# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 295, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -25 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




అమరావతి : : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. తెలంగాణలో ఐదు, ఆంధ్రప్రదేశ్ లో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది మార్చి 20న పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు ఓట్లను లెక్కిస్తారు.

## రంగంలో దిగిన ర్యాట్ హెూల్ మైనర్లు, 8 మందిని కాపాడగలరా, అసలు బతికే ఉన్నారా..



- సొరంగంలో చిక్కుకున్న కార్మికుల్ని బయటకు తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి బృందాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు

## తెలంగాణలో నేటి నుండి మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్!




- ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం
- నేటి సాయంత్రం నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు బంద్
- మద్యం దుకాణాలతో పాటు కల్లు దుకాణాలు, బార్లు కూడా బంద్

## 'తల్లికి వందనం' అమలు పై గవర్నర్ ప్రకటన - ఆ నిబంధన తొలిగించాం..!!



అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఆరంభమయ్యాయి. గవర్నర్ నజీర్ అహ్మద్ కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు సాధించిన విజయాలను ప్రస్తావించారు. గత ప్రభుత్వ వైఫల్యాల గురించి వివరించారు. ఏపీ భవిష్యత్ కోసం ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైందని వ్యాఖ్యానించారు. పథకాల గురించి గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావన చేస్తూ తల్లికి వందనం అమలు పైన స్పష్టత ఇచ్చారు. సంక్షేమం - అభివృద్ధి కి కట్టుబడి ఉందని గవర్నర్ నజీర్ అహ్మద్ స్పష్టం చేసారు.

తల్లికి వందనం అమలు :- ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రసంగంలో గవర్నర్ నజీర్ అహ్మద్ కీలక అంశాలను ప్రస్తావిం చారు. కూటమికి ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ గురించి వివరించారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నామని గవర్నర్ వివరించారు.

## ఎస్ఎల్బి టన్నెల్ ప్రమాదం పూర్తిగా ప్రకృతి వైపరిత్యం




2లో

- ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ , సైనిక బృందాలు లోపలికి వెళ్లాయి
- అలాగే సింగరేణి ఇంజనీర్ల బృందం , నేవి స్పెషల్ టీమ్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు
- టన్నెల్‌లో చిక్కుకున్న వారి ఆచుకి ఇప్పటివరకు మాకు లభించలేదు
- అలాగే ఈ ఎస్ఎల్బి టన్నెల్ పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ : : శ్రీశైలం వద్ద నిర్మిస్తున్న SLBC టన్నెల్ మధ్యలో కూలిపోవడంతో 8 సిబ్బంది అందులోనే చిక్కున్న విషయం తెలిసిందే. కాగా శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకొగా.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ టన్నెల్ ప్రమాదంపై చర్చించుకుంటున్నారు. అయితే టన్నెల్ లోపల చిక్కుకున్న సిబ్బందిని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ , సైనిక బృందాలు లోపలికి వెళ్లాయి.

# 'మనం యుద్ధ రంగంలో ఉన్నాం విజయం దిశగా అడుగులు వేయాలి

- ప్రజల పక్షాన పోరాడితే గెలుపు మనదే
- ప్రజా సమస్యలపై పోరాటం దిశగా వైఎస్ జగన్ దిశానిర్దేశం
- అన్యాయంగా ఇళ్లపట్టాలు రద్దు చేస్తున్నారు
- వైఎస్ జగన్ దృష్టికి తీసుకు వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

2లో




తాడేపల్లి: క్షేత్రస్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసి బయటికి వచ్చిన తర్వాత సోమవారం(ఫిబ్రవరి24) తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ'మనం యుద్ధ రంగంలో ఉన్నాం, విజయం దిశగా అడుగులు వేయాలి. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలి. నిజాయితీ, చిత్తశుద్ధితో ప్రజల తరఫున పోరాటం చేయాలి. ప్రజలకు తోడుగా, ప్రజల్లో ఉంటే గెలుపు సాధించినట్టే. అందుకనే ప్రజాసమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయొద్దు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నాను, అండగా ఉంటా. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం. పార్టీకోసం, ప్రజలకోసం గట్టిగా పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లుమూసుకుని, తెరిచేలోగా ఏడాది గడిచిపోతోంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు. ప్రజల తరఫున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం కాబట్టే ఎన్నో క్లిష్టపరిస్థితులను అధిగమించాం. ఇంత దూరం ప్రయాణం చేశాం.

# ప్రజలు తిరస్కరించినా.. కేసీఆర్‌లో మార్పు రాలేదు

- బండి సంజయ్ వారిని రప్పించు.. 48 గంటల్లో బీఆర్ఎస్ నాయకులను బొక్కలో వేస్తా: రేవంత్ రెడ్డి
- నిజామాబాద్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో సీఎం మాట్లాడుతూ..
- నిరుద్యోగులను పదేళ్లపాటు అనాథలుగా తిప్పింది బీఆర్ఎస్ కాదా?
- కేసీఆర్ అసెంబ్లీకి రారు, ఆ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయదు
- పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ. 8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
- ఇదా కిషన్ రెడ్డి నీ నీతి? ఇదేనా తెలంగాణకు చేసే సాయం



హైదరాబాద్ : ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌లో మార్పు రాలేదని, ఫామ్‌హౌస్‌లో కూర్చుని ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆయన అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని, ఈ రాష్ట్రం తో పేగుబంధం తెంపు కుంటూ పార్టీ పేరు కూడా మార్చు కున్నారని విమర్శించారు. ఇవాళ నిజామాబాద్‌లో మిగతా..2లో

## దేశానికి అన్నం పెట్టే రైతుకు మోడీ అండ : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2లో

- గత 6 సంవత్సరాలుగా రైతులకు ప్రధాని మోడీ రైతులకు ఇస్తున్న భరోసా ఇదని స్పష్టం
- ఫసల్ బీమా యోజన కింద రైతులకు పంట భద్రత కోసం ?1.72 లక్షల కోట్లు చెల్లింపు చేశాం
- పంట ఉత్పత్తికి భరోసా కల్పించేందుకు 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు అందజేస్తున్నాం
- కిసాన్ సమ్మాన్ కింద దాదాపు 85% చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం కలుగుతుంది

## 'పాఠశాల విద్యలో ఒకే యాప్.. బడుల్లో ఏకోపాధ్యాయుల సంఖ్యను తగ్గించాలి' మంత్రి లోకేశ్ ఆదేశం



- ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇప్పుడున్న 45 యాప్‌ల స్థానంలో ఒకే యాప్ తీసుకురావా
- పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్ల లాంటి వ్యవస్థను తీసుకురావాలని అధికారులకు సూచించారు
- ఏకోపాధ్యాయుల సంఖ్యను క్రమంగా తగ్గించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు

## అసెంబ్లీ సమావేశాల వేళ వైఎస్ జగన్ సంచలన నిర్ణయం.. ఇకపై..



వివరాలు 2లో..

- "అసెంబ్లీకి వెళ్లినా, వెళ్లకున్నా ప్రజా సమస్యల పై పోరాటం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది
- వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం లేదని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని నిర్ణయం

అమరావతి : వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆ పార్టీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చే ఆలో చనలో ప్రభుత్వం లేదని, అసెంబ్లీ సమావేశాలకు

## ఒబేసిటీపై పోరాటం.. 10 మందిని నామినేట్ చేసిన ప్రధాని మోదీ! ఒక్కొక్కరు మరో 10 మందిని..



2లో

- ఒక టేబుల్ స్పూన్ నూనె దాదాపు 120 కేలరీలు కలిగి ఉంటుంది
- ఊబకాయం తెలియకుండానే అనేక మంది జీవితాలను క్లిష్టం చేస్తుంది
- మన ఈ ఉద్యమం మరింత పెద్దదిగా మారేందుకు ఒక్కొక్కరు మరో పది మందిని నామినేట్ చేయాలి

న్యూఢిల్లీ : ఒబేసిటీ(ఊబకాయం, స్థూలకాయం) పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది మిగతా..2లో

# ప్రజలు ఇవ్వని అధికారాన్ని జగన్ కోరలేరన్న పవన్

## గతంలో ప్రభుత్వాన్ని పాలించాము కాబట్టి ప్రతిపక్షంగా గుర్తించాలంటే కుదరదన్నారు

- వైసీపికి ప్రతిపక్ష హెూదా అడిగితే వచ్చేది కాదని, ప్రజలు ఇస్తే వస్తుందని, అత్యధిక మెజార్టీ ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తారు
- జనసేన కంటే ఒకసీటు ఎక్కువ వచ్చినా వైసీపీకి ప్రతిపక్ష హెూదా దక్కేది
- 21 సీట్లు ఉన్న జనసేన, 11 సీట్లు ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఎలా వస్తుంది
- గతంలో ప్రశ్నోత్తరాల సమయంలో స్పీకర్ సమయం ఇచ్చారని, సభకు జగన్ రావడానికి అనుమతించారు

2లో



అమరావతి : : గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో గత ప్రభుత్వ నాయకులు చేసింది ఏ మాత్రం సబబుగా లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గవర్నర్ ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోయినా, అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా సభకు వచ్చినందుకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ ప్రసంగాన్ని వైసీపీ పెద్దలు, ఎమ్మెల్యేలు, గవర్నర్ ప్రసంగాన్ని చించేయడం, ప్రతిపక్ష హెూదా కోసం బల ప్రదర్శన చేయడాన్ని తప్పు పట్టారు.వైసీపికి ప్రతిపక్ష హెూదా అడిగితే వచ్చేది కాదని, ప్రజలు ఇస్తే వస్తుందని, మిగతా..2లో

# రంగంలో దిగిన ర్యాట్ హెూల్ మైనర్లు, 8 మందిని కాపాడగలరా, అసలు బతికే ఉన్నారా..

హైదరాబాద్ : : మహబూబ్‌నగర్ జిల్లా శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ సొరంగంలో కొంతభాగం కుప్పకూలిన ఘటనలో 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికుల్ని బయటకు తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి బృందాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

దాంతో ఇప్పుడు ర్యాట్ హెూల్ మైనర్లు రంగంలో దిగుతున్నారు.

శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ సొరంగంలో పనులు జరుగుతుండగా లోపల 13.93 కిలోమీటర్ల వద్ద పైభాగం కుప్పకూలింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. పైకప్పు కూలిన చోట దాదాపు 200 మీటర్ల మట్టి, బురద నీరు, శిథిలాలతో టన్నెల్ మూసుకుపోయింది. మరోవైపు మోకాలి లోతు నీళ్ళు కూడా ఉన్నాయి. దాంతో కార్మికుల వరకూ చేరుకోలేకపోతున్నారు. అసలు కార్మికులు ఏ స్థితిలో ఉన్నారో కూడా తెలియని పరిస్థితి. టన్నెల్ లోపలి పరిస్థితి అత్యంత భయంకరంగా ఉంది. పైకప్పు ఎక్కడైనా కూలవచ్చనే ఆందోళన కూడా వెంటాడుతోంది. సొరంగంలో పైకప్పు కూలిన ప్రాంతానికి 100 మీటర్ల దూరం వరకు వెళ్లి గట్టిగా కేకలు వేస్తున్నా ఎలాంటి స్పందన రావడం లేదు. ఈ ఘటన జరిగి అప్పుడే 48 గంటలు దాటేసింది. ఘటన జరిగిన ప్రాంతంలో రెండు వైపులా టన్నెల్ మూసి ఉండటంతో ఆక్సిజన్ లభించడం కష్టమే. అందుకే ఏదైనా అద్భుతం జరిగితే తప్ప బతికే అవకాశాలు లేవని తెలుస్తోంది.

రంగంలో దిగనున్న ర్యాట్ హెూల్ మైనర్లు

టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది కార్మికుల్ని ఎవరూ కాపాడలేకపోవడంతో ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా ఆరుగురు ర్యాట్ హెూల్ మైనర్లు రంగంలో దిగారు. ఈ టీమ్ గతంలో అంటే 2023లో ఉత్తర కాశీ సొరంగం దుర్ఘటన జరిగినప్పుడు 27 రోజుల సుదీర్ఘ ప్రయత్నాల తరువాత ర్యాట్ హెూల్ మైనర్లు ఒకే ఒక రోజులో 41 మందిని కాపాడారు. ఇప్పుడీ టీమ్ శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ టన్నెల్‌కు చేరుకుంది. లోపలకు వెళితే తప్ప పరిస్థితి ఏంటో చెప్పలేమంటున్నారు.

ర్యాట్ హెూల్ మైనర్ల ప్రత్యేకత

పేరుకు తగ్గట్టే ఈ టీమ్ సభ్యులు చిన్న రంధ్రాన్ని ఓ పక్క నుంచి తవ్వుకుంటూ లోపలకు వెళ్తారు. దారిలో ఎలాంటి రాళ్లు ఉన్నా రంధ్రం పెట్టుకుంటూ వెళ్లడంలో నిపుణులు. ఓ కచ్చితమైన దారిని తెలుసుకున్న తరువాత అదే రంధ్రాన్ని పెద్దది చేస్తూ అందరూ బయటకు వచ్చేలా చేస్తారు. ఇది చాలా ప్రమాదరమైంది. టీమ్ సభ్యుల ప్రాణాలకు ప్రమాదం కావడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధించింది. కానీ కొన్ని రాష్ట్రాల్లో తప్పని పరిస్థితుల్లో అమల్లో ఉంది. టన్నెల్ మట్టి, రాళ్లు, నీటిని పరిశీలించి లోపలకు రంధ్రం చేసుకుంటూ వెళ్లగలరా లేదా అనేది అంచనా వేస్తారు. ఉత్తరాఖండ్ ప్రమాదం జరిగినప్పుడు ప్రత్యేక పైపుల్ని లోపలకు పంపిచి దాని ద్వారా నీరు, ఆహారం అందించారు. ఇప్పుడు అలాగే చేద్దామంటే పరిస్థితి అందుకు విభిన్నంగా ఉంది. పెద్ద పెద్ద బండరాళ్లు పడి ఉండటంతో సాధ్యం కాని పరిస్థితి. అసలు కార్మికుల క్షేమ సమాచారమే తెలియడం లేదు.

# ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటి పేజి తరువాయి

ఈ ఎన్నికలకు సంబంధించి మార్చి 3న ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా హసన్ ఎఫెండీ పదవీకాలం ఈ ఏడాది మార్చి 29తో ముగియనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జంగా కృష్ణమూర్తి రామారావు, ఆశోక్ బాబు, తిరుమలనాయుడు, యనమల రామకృష్ణుడు పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. దీంతో ఈ ఐదు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ కు ఉన్న సంఖ్య ఆధారంగా ఆ పార్టీకి నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు ఉన్న ఎమ్మెల్యేల ఆధారంగా ఆ పార్టీకి ఒక్క సీటు దక్కనుంది.ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు స్థానాలు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికే దక్కే చాన్స్ ఉంది. ఏపీ అసెంబ్లీలో వైసీపీకి ఉన్న సభ్యులు 11 మందే. ఆ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఆ పార్టీకి ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశం లేదు.

నాగబాబుకు మంత్రి పదవి

ఆంధ్రప్రదేశ్ లో జనసేన నుంచి చంద్రబాబు కేబినెట్ లో జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ సోదరుడు నాగ బాబుకు ఛాన్స్ ఉండే అవకాశం ఉంది. నాగబాబుకు రాజ్యసభ సీటు కోసం ప్రయత్నించారు. అయితే ఈ సీటును బీజేపీకి కేటాయించారు. బీజేపీ తరపున ఈ సీటు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు దక్కింది. అయితే ఎమ్మెల్సీగా నాగ బాబును నామినేట్ చేసి కేబినెట్ లోకి తీసుకోవాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చంద్రబాబు ఈ విషయాన్ని ప్రకటించారు. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ సీట్లు టీడీపీ కూటమికే దక్కనున్నాయి. అయితే జనసేనతో పాటు బీజేపీకి కూడా ఎమ్మెల్సీ కేటాయిస్తారా? మిగిలిన నాలుగు స్థానాల్లో టీడీపీ తన అభ్యర్థులను బరిలోకి దింపుతుందా ఇంకా స్పష్టత రాలేదు.

# తెలంగాణలో నేటి నుండి మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్!

హైదరాబాద్ : తెలంగాణలో మద్యం దుకాణాలు మూడు రోజులు మూతపడనున్నాయి. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. తెలంగాణలోని ఏడు ఉమ్మడి జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే తేదీతో పాటు, ముందుగా రెండు రోజులు కూడా మద్యం దుకాణాలను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో రేపటి నుండి 27వ తేదీ వరకు మద్యం దుకాణాలు తెరుచుకోవని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 25 సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు, బార్లు మూసివేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి.

# 'తల్లికి వందనం' అమలు పై గవర్నర్ ప్రకటన – ఆ నిబంధన తొలిగించాం..!!

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందన కింద ప్రతీ మహిళ కు రూ 15 వేలు ఇవ్వటంతో పాటుగా అన్ని హామీలు అమలవుతాయని చెప్పుకొచ్చారు. చెప్పినట్లు గానే అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. అన్నక్యాంటీన్లు తెచ్చి పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు.

2027కి పోలవరం :- కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని గవర్నర్ వివరించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తామని స్పష్టంచేశారు. ప్రతీ నెల 1నే ఇంటికి వెళ్లి లబ్ది దారుల కు పింఛన్లు అందిస్తున్నామన్నారు. పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని.. పేద విద్యార్ థులకు ఉపకారవేతనాలు, విద్య, వైద్యం అందజేస్తున్నామని వివరించారు. మౌలికవసతులపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. బీసీ వర్గాల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. స్థానికసంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఏడాదికి 2 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించామని 2027 కి పూర్తి చేస్తామని వెల్లడించారు.

ఆ నిబంధన తొలిగించాం :- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. అర్హులైన పేద లందరికీ సొంతిల్లు ఉండాలనేది తమ ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటున్ నామని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో పోటీకి ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధన ఎత్తివేశామని తెలిపారు. రాష్ట్రంలో సూర్య ఘర్ యోజన కింద సోలార్ ప్యానెల్స్ ఏర్పా టు చేశామని, తమ ప్రభుత్వ చర్యలతో టూరిజంలో పెట్టుబడులు పెరిగాయన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టంపై 7 శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలియ చేసామన్నారు. గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష హెూదా కోసం ఆందోళన చేసిన వైసీపీ.. ఆ తరువాత వాకౌట్ చేసింది.

# అసెంబ్లీ సమావేశాల వేళ వైఎస్ జగన్ సంచలన నిర్ణయం.. ఇకపై..

మొదటి పేజి తరువాయి

హాజరు కాకూడదని నిర్ణయం తీసుకున్నారు. "అసెంబ్లీకి వెళ్లినా, వెళ్లకున్నా ప్రజా సమస్యల పై పోరాటం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. నేనింకా 30 ఏళ్ల పాటు రాజకీయాల్లో ఉంటాను. నాతో పాటు ఉండేవాళ్లు నా వాళ్లు. 2028 ఫిబ్రవరిలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి" అని జగన్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉందని జగన్ అన్నారు. ప్రజలకు తోడుగా, ప్రజల్లో ఉంటే గెలుపు సాధించినట్టేనని చెప్పారు. ప్రజాసమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయొద్దని తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదని జగన్ అన్నారు. అసెంబ్లీలో వైసీపీ తప్ప వేరే ప్రతిపక్షం లేదని చెప్పారు. ప్రతిపక్ష హెూదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను వెనక్కి తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోందని వైసీపీ నేతలు అన్నారు. పేదలకు వైసీపీ ఇచ్చిన ఇళ్ల స్థలాలు వెనక్కి తీసుకోవడం కుదరదని జగన్ చెప్పారు. ఎక్కడైనా అలాంటి సంఘటనలు జరిగితే ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. కాగా, ఏపీలో ప్రధాన ప్రతిపక్షం ఉండాలని వైఎస్సార్‌సీపీ అంటోంది. ఇవాళ గవర్నర్ ప్రసంగాన్నిఆ పార్టీ బాయ్‌కాట్ చేసిన విషయం తెలిసిందే. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గవర్నర్ ప్రసంగం వేళ వైసీపీ సభ్యులు ఆందోళన చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలపై గళం విప్పేందుకు తమ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పారు.

# ప్రజలు ఇవ్వని అధికారాన్ని జగన్ కోరలేరన్న పవన్

మొదటి పేజి తరువాయి

అత్యధిక మెజార్టీ ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని, గతంలో ప్రభుత్వాన్ని పాలించాము కాబట్టి ప్రతిపక్షంగా గుర్తించాలంటే కుదరదన్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ వ్యవహరించిన తీరు సమంజసంగా లేదన్నారు.

రెండో అతిపెద్ద పార్టీ జనసేన..

జనసేన కంటే ఒకసీటు ఎక్కువ వచ్చినా వైసీపీకి ప్రతిపక్ష హెూదా దక్కేదని, ప్రస్తుతం ఏపీలో రెండో అతి పెద్ద పార్టీ జనసేన ఉందని, వైసీపీది సరైన విధానం కాదని, దానిని ప్రజలు తెలుసుకోవాలని, ప్రతిపక్ష హెూదా రావడం ఎలా సాధ్యమన్నారు. 21 సీట్లు ఉన్న జనసేన, 11 సీట్లు ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఎలా వస్తుందన్నారు. ప్రతిపక్ష హెూదా రాకున్నా, ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చారని, వారి స్థాయికి తగ్గట్టు ప్రశ్నలు అడిగే అవకాశం ఇస్తారని, గతంలో ప్రశ్నోత్తరాల సమయంలో స్పీకర్ సమయం ఇచ్చారని, సభకు జగన్ రావడానికి అనుమతించారని గుర్తు చేశారు.

ఐదేళ్లలలో ప్రతిపక్ష హెూదా రాదు...

వైసీపీ సభ్యులు హుందాగా ప్రవర్తించాలని, లోటుపాట్లు ఉంటే సభలో చెప్పాలన్నారు. వైసీపీ వ్యవహార శైలి సమంజసంగా లేదని, సభలోకి రాగానే గొడవ పెట్టుకోవాలనుకోవడం సరికాదని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హెూదా రాదని, 11 సీట్లతో ప్రతిపక్ష ఇవ్వరని, చంద్రబాబు, జనసేన నిర్ణయించేది కాదని, దానికి రూల్స్, నియమ నిబంధనలు ఉన్నాయని పవన్ స్పష్టం చేశారు.కేంద్ర




ప్రభుత్వం ఏర్పాటయ్యే సమయంలో, పార్లమెంటరీ పక్షంలో ఎన్డీఏ నాయకుడిని ఎన్నుకునే సమయంలో ప్రధానితో పాటు జనసేన పార్టీ నాయకుడిగా తాను కూర్చొన్నానని, అదే సమయంలో మంత్రిగా ప్రమాణం చేసేటపుడు ప్రధాని పక్కన కూర్చోబెట్టలేదని.. డిప్యూటీ సీఎంగా, మంత్రిగా ప్రమాణం చేసే సమయంలో ప్రధాని పక్కన కూర్చోబెట్టలేదని మంత్రులతో పాటే కూర్చోబెట్టారని గుర్తు చేశారు.

నాకు ప్రోటోకాల్ ఉండదు.. మంత్రులతో సమానమే..

అసెంబ్లీకి వచ్చినపుడు స్పీకర్ తనను రావాలని పిలిచినా తాను ఆయనతో పోలేదని, డిప్యూటీ సీఎంకు ప్రోటోకాల్ లేదని, వైసీపీకి కూడా ప్రోటోకాల్ రాదని, ప్రజలు దానిని ఇవ్వలేదన్నారు. వారిని అవమానించాలని, తగ్గించాలని లేదని 175 సీట్లలో 11 సీట్లు మాత్రమే వారికి ఇచ్చారన్నారు. తనకు ప్రోటోకాల్ విషయం మీద అవగాహన ఉందన్నారు. డిప్యూటీ సీఎంకు ప్రోటోకాల్ ఉండదని, తానే దానిని బ్రేక్ చేయనని, వైసీపీ వారు కూడా హెూదా ఇవ్వడం కుదరదని గుర్తించాలన్నారు. వైసీపీ చెబుతున్నట్టు చేయాలంటే వారు జర్మనీ వెళ్లాలని, అలాంటి వెసులుబాటు రాజ్యాంగంలో లేదని, వాళ్లు అలాగే కావాలని పట్టుబడితే జర్మనీ వెళ్లాలన్నారు.

'పాఠశాల విద్యలో ఒకే యాప్.. బడుల్లో ఏకోపాధ్యాయుల సంఖ్యను తగ్గించాలి' మంత్రి లోకేశ్ ఆదేశం

జీఓ-117 ఉపసంహరణ తర్వాత ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను గరిష్ఠ స్థాయిలో ఏర్పాటు చేసి, తరగతికి ఒక టీచర్ చొప్పున కేటాయించాలన్నారు. క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు..

# ప్రజలు తిరస్కరించినా.. కేసీఆర్‌లో మార్పు రాలేదు

మొదటి పేజి తరువాయి

గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో సీఎం మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులే లేరని, రాజకీయ పార్టీగా చెప్పుకునే అర్హత ఆ పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో పోటీ చేయనివాళ్లకు తమను ప్రశ్నించే అర్హత ఎక్కడిదని అన్నారు. నిరుద్యోగులను పదేళ్లపాటు అనాథలుగా తిప్పింది బీఆర్ఎస్ కాదా? అని, తాము వచ్చాక 55,163 నియామకాలు చేపట్టింది నిజం కాదా? అని అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ. 8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారని ఆరోపించారు.

48 గంటల్లో బొక్కలో వేస్తాం..

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు అమెరికా పారిపోతే ప్రధాని మోడీ, కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ రాసి ఎందుకు స్వదేశానికి తీసుకురావడం లేదని సీఎం ప్రశ్నించారు. ఈ కేసులో కేసీఆర్, కేటీఆర్ అరెస్ట్ కాకుండా కాపాడుతున్నదే కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అని ఆరోపించారు. 'ఎప్పుడు అమెరికా నుంచి తీసుకువస్తారో చెప్పండి, రాష్ట్రానికి తెచ్చిన 48 గంటల్లో బీఆర్ఎస్ నాయకులను బొక్కలో వేస్తాం' అని రేవంత్ స్పష్టం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రారు, ఆ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయదు గానీ ఉప ఎన్నికలు వస్తే మా తడాఖా చూపిస్తామని అంటున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు. పదేళ్లలో ఎంతోమంది ఎమ్మెల్యేలను కేసీఆర్ తన పార్టీలో చేర్చుకున్నారని, టీడీపీ నుంచి గెలిచిన తలసాని శ్రీనివాస్‌ను టీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రిని చేయలేదా? కాంగ్రెస్ నుంచి గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని మంత్రి



పదవి ఇవ్వలేదా? అని ప్రశ్నించారు. అప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడెక్కడి నుంచి వస్తాయని అన్నారు.

కేంద్రమంత్రులుగా ఉండి రెచ్చగొడతారా?..

బీసీ కులగణనపై బండి సంజయ్ తనకంటే బడా బీసీలే లేరు అన్నట్లు ఆకాశమంత ఎగురుతున్నారని, మరి 12 ఏళ్లుగా కేంద్రంలో మీరే అధికారంలో ఉండి ఎందుకు జనగణన చేసి అందులో కులగణనను చేర్చలేదని సీఎం ప్రశ్నించారు. కులగణన చేసి లెక్కలు మీ ముందు పెడితే, మనం వండుకున్న అన్నంలో ఉప్పేసి తి న డా ని కి వ నికి రాకుండా చేయాలని బీజేపీ చేస్తున్న కుట్రలు బలహీన వర్గాలు అ ం ధ ం చేసుకోవాలన్నారు. నిజాలు పక్కన పెట్టి ఎ న్ని క ల్లో లబ్ధిపొందేందుకు కేంద్ర మంత్రులుగా ఉండి కిషన్ రెడ్డి , బండి సంజయ్ ముస్లింల విషయంలో భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళణ, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారళమ్మ, సీతారామ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, నిధులు, అనుమతులు ఇవ్వకుండా కేంద్ర మంత్రులను అడ్డుకుంటున్నది కిషన్ రెడ్డే అని కేంద్రంలోని బీజేపీ నేతలే తనతో చెప్పారని, ఇదా కిషన్ రెడ్డి నీ నీతి? ఇదేనా తెలంగాణకు చేసే సాయం అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

# ఎస్ఎల్‌బి టన్నెల్ ప్రమాదం పూర్తిగా ప్రకృతి వైపరిత్యం

మొదటి పేజి తరువాయి

అలాగే సింగరేణి ఇంజినీర్ల బృందం , నేవి స్పెషల్ టీమ్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అలాగే టన్నెల్ లో రంధ్రాలు చేయడానికి రాట్ టీమ్ కూడా రంగంలోకి దిగి.. కార్మికులు జాడ కోసం వెతుకుతున్నారు. ఇదిలా ఉంటే నిన్న మధ్యాహ్నం టన్నెల్ లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లిన మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాద తీవ్రత ఊహించిన దానికంటే ఎక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. కార్మికులను కాపాడేందుకు తాము అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు.. నీరు, బురద, మట్టి రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డంకులు కలిగిస్తున్నాయని, ఈ ప్రమాదంలో టన్నెల్ లోపల ఉన్న వారు బ్రతికే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని.. వారిని బయటకు తీసుకొచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఇదిలా ఉంటే ఈ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ ను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి .. కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియా మాట్లాడుతూ.. SLBC టన్నెల్ ప్రమాదం పూర్తిగా ప్రకృతి వైపరిత్యం. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ఆచుకి ఇప్పటివరకు మాకు లభించలేదు. అందులో ఉన్న 8 మందిని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని అన్నారు. అలాగే ఈ SLBC టన్నెల్ పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

# దేశానికి అన్నం పెట్టే రైతుకు మోడీ అండ : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ : దేశానికి అన్నం పెట్టె రైతుకు ప్రధాని మోడీ అండగా ఉంటారని బీజేపీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలియ జేశారు. నేడు రైతులకు పీఎం కిసాన్ నిధులను ప్రధాని నరేంద్ర మోడీ విడుదల చేయ ను న్నారు. బీహార్లో ని భాగల్పూర్ లో జరుగనున్న ఓ కార్యక్రమంలో 19వ విడత రైతులకు రూ.22 వేల కోట్ల పీఎం కిసాన్ నిధులను మోడీ విడుదల చేయనున్నారు. పీఎం కిసాన్ నిధుల విడుదలపై బీజేపీ నేత కిషన్ రెడ్డి స్పందించారు. దేశానికి అన్నం పెట్టే ప్రతి రైతుకు అం దదండగా పీఎం కిసాన్ సమ్మాన్ నిది ఉం టుందని పేర్కొన్నారు. గత 6 సంవత్సరాలుగా రైతులకు ప్రధాని మోడీ రైతులకు ఇస్తున్న భరోసా ఇదని స్పష్టం చేశారు. మధ్యవర్తుల లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో ?3.5 లక్షల కోట్లు జమ చేస్తున్నామని వెల్ల డిం చారు. ఫసల్ బీమా యోజన కింద రైతులకు పంట భద్రత కోసం ?1.72 లక్షల కోట్లు చెల్లింపు చేశా మని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహిస్తూ పంట ఉత్పత్తికి భరోసా కల్పించేందుకు 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు అంద జేస్తున్నామని అన్నారు. కిసాన్ సమ్మాన్ కింద దాదాపు 85% చిన్న, సన్నకారు రైతులకు ప్రయో జనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలోని రైతులు పెట్టుబడి ప్రోత్సాహకాలతో, ప్రత్యక్ష ప్రయో జనాలు పొందుతూ.. ధైర్యంగా పంటలు సాగు చేస్తున్నారని కిషన్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ చేశారు.

# 'పాఠశాల విద్యలో ఒకే యాప్.. బడుల్లో ఏకోపాధ్యాయుల సంఖ్యను తగ్గించాలి' మంత్రి లోకేశ్ ఆదేశం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఏకోపాధ్యాయుల సంఖ్యను క్రమంగా తగ్గించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇప్పుడున్న 45 యాప్‌ల స్థానంలో ఒకే యాప్ తీసుకురావాలని అన్నారు. ఇటీవల పాఠశాల విద్య, సమగ్ర శిక్షా అభియాన్‌పై నిర్వహించిన సమీక్షలో మంత్రి ఈ మేరకు మాట్లాడారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్ల లాంటి వ్యవస్థను తీసుకురావాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని, పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలూ ఏకీకృతం చేసేలా ఒకే డ్యాష్‌బోర్డును రూపొందించాలన్నారు. మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్‌లు రూపొందించాలని సూచించారు. అలాగే జీఓ-117 ఉపసంహరణ తర్వాత ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను గరిష్ఠ స్థాయిలో ఏర్పాటు చేసి, తరగతికి ఒక టీచర్ చొప్పున కేటాయించాలన్నారు. క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ ల్యాబ్‌లు, లైబ్రరీలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

ఫిబ్రవరి 28 నుంచి డీఎస్సీ కొత్త టీచర్లకు శిక్షణ: పాఠశాల విద్యాశాఖ

తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది అక్టోబరులో డీఎస్సీ ద్వారా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఫిబ్రవరి 28వ తేదీ నుంచి శిక్షణ ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఎస్‌జీటీలకు 28 నుంచి మార్చి 3వ తేదీ వరకు మూడు రోజులు, స్కూల్ అసిస్టెంట్లకు మార్చి 4 నుంచి 6 వరకు, స్పెషల్ ఎడ్యుకేటర్లకు మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు శిక్షణ ఇస్తారు. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ యాప్, పరీక్షలు, విద్యా ప్రమాణాలు, యూడైస్, డిజిటల్ పాఠాలు తదితర 11 అంశాలపై మొత్తం 8 వేల మంది టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

# ఒబేసిటీపై పోరాటం.. 10 మందిని నామినేట్ చేసిన ప్రధాని మోదీ! ఒక్కొక్కరు మరో 10 మందిని..

మొదటి పేజి తరువాయి

అధిక బరువుతో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ(వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నివేదికలు చెబుతున్నాయని వివరించారు. అలాగే ఇండియాలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారని, ఈ సమస్య నుంచి అధిగమించాలని ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. తినే ఆహారంలో నూనె వాడకాన్ని తగ్గించడంపై కూడా మోదీ మాట్లాడారు. అయితే.. తన మనకీ బాత్‌కార్యక్రమంలో ఒబేసిటీ, వంటల్లో నూనె వాడకం తగ్గించడం గురించి మాట్లాడిన మోదీ.. దీన్ని ఒక ఉద్యమంలా కొనసాగించేందుకు ఓ 10 మంది ప్రముఖులను నామినేట్ చేశారు. అధిక బరువు సమస్యను నివారించడం, ఆహారంలో నూనె వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించడమే కాకుండా, దానికి అసరమైన జాగ్రత్త చర్యలు తీసుకునేంటూ ఈ మూమెంట్‌ను మరింత ముందు తీసుకెళ్లేందుకు ప్రధాని పది మందిని నామినేట్ చేస్తూ ఎక్స్ వీడియో పోస్ట్ చేశారు. "నిన్నటి మన్‌కీ బాత్‌లో చెప్పినట్లుగా.. ఊబకాయంపై పోరాటాన్ని బలోపేతం చేయడానికి, ఆహారంలో నూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించడానికి నేను ఈ వ్యక్తులను నామినేట్ చేయాలనుకుంటున్నాను. మన ఈ ఉద్యమం మరింత పెద్దదిగా మారేందుకు ఒక్కొక్కరు మరో పది మందిని నామినేట్ చేయాలని కూడా కోరుతున్నాను" ప్రధాని మోదీ ట్వీట్‌చేశారు. అయితే మోదీ నామినేట్ చేసిన వారిలో మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, భోజ్‌పురి నటుడు, గాయకుడు, బీజేపీ నేత నిరహువా(దినేష్ లాల్ యాదవ్), అథ్లెట్ మనూ భాకర్, వెయిట్‌లిఫ్టర్ మీరాబాయ్ చాను, మలయాళ నటుడు మోహన్‌లాల్, ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలేకని, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటుడు మాధవన్, సింగర్ శ్రేయా ఘోషల్, సుధా మూర్తి ఉన్నారు. ఎందుకు మోదీ ఈ ఉద్యమం మొదలుపెట్టారంటే.. ఊబకాయం తెలియకుండానే అనేక మంది జీవితాలను క్లిష్టం చేస్తుంది. ఊబకాయం శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటుతో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాలు బరువు పెరగడానికి కారణం అవుతున్నాయి. అలాగే అధిక నూనె వినియోగం ఊబకాయానికి ప్రధాన కారణం, ఎందుకంటే నూనెలు కేలరీలు అధికంగా ఉంటాయి, ఒక టేబుల్ స్పూన్ నూనె దాదాపు 120 కేలరీలు కలిగి ఉంటుంది. ఎక్కువ శుద్ధి చేసిన నూనెలను తీసుకోవడం, ముఖ్యంగా ట్రాన్స్ ఫ్యాట్స్, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉన్న నూనెను వాడటం వల్ల కొవ్వు అధికంగా పేరుకుపోయేలా చేస్తాయి. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది. కాలక్రమేణా, అధిక నూనె వినియోగం జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, ఇన్సులిన్ నిరోధకతకు దోహదం చేస్తుంది. అందుకే ఊబకాయంపై పోరాటం గురించి ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్‌లో ప్రస్తావించడమే కాకుండా.. ప్రజలకు అవగాహన కల్పించాలని ఓ పది మంది ప్రముఖలను నామినేట్ చేశారు. చూడాలి మరి ఆ పది మంది ఎవరిని నామినేట్ చేస్తారో.

# 'మనం యుద్ధ రంగంలో ఉన్నాం విజయం దిశగా అడుగులు వేయాలి



అసెంబ్లీలో మనం తప్ప వేరే ప్రతిపక్షం లేదు. ప్రతిపక్ష హెూదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం.

ప్రజా సమస్యలపై పోరాటం దిశగా వైఎస్ జగన్ దిశానిర్దేశం

ప్రతిపక్షహెూదా ఇస్తే.. హక్కుగా మనకు సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడితో దాదాపు సమాన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకనే ప్రతిపక్ష హెూదాను ఇచ్చేందుకు ముందుకు రావడంలేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. నేను ఏ అంశంపై మాట్లాడినా నిందలకు, దూషణలకు దూరం. ప్రతి అంశాన్నీ ఆధారాలు, రుజువులతో మాట్లాడతాను. అసెంబ్లీలో ఎలాగూ అవకాశం లేదు కాబట్టి ప్రెస్‌మీట్లలో ప్రజలకు వివరిస్తున్నాను. కౌన్సిల్‌లో మంచి మెజార్టీ ఉంది. దీన్ని వినియోగించుకోవాలి' అని వైఎస్ జగన్ సూచించారు.

అన్యాయంగా ఇళ్లపట్టాలు రద్దు చేస్తున్నారు: వైఎస్ జగన్ దృష్టికి తీసుకు వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

మన ప్రభుత్వ హయాంలో 31 లక్షలమందికి ఇళ్లపట్టాలు ఇచ్చామని వైఎస్ జగన్ అన్నారు. 'పార్టీలు చూడకుండా, పక్షపాతం లేకుండా ఇళ్లపట్టాలు ఇచ్చాం, ఎవరైనా ఇళ్లుకట్టుకోకపోతే ప్రభుత్వం వారికి ఇళ్లు మంజూరుచేసి ఇవ్వాలి. అంతేగాని, పేదలపై కక్ష కట్టి పట్టాలు రద్దుచేయడం ఏంటి? పట్టాలు రద్దు చేస్తే తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తాం. ఎవరు ఇళ్లస్థలాలు ఇచ్చారో, ఎవరు కాలనీలు ఏర్పాటు చేశారో ప్రజలకు తెలుసు. విజయవాడలో అంబేద్కర్ స్మృతి వనాన్ని మనం నిర్మించాం. కాని పేరు తీసేయాలన్న ఉద్దేశంతో ఏకంగా అంబేద్కర్ విగ్రహంమీదే దాడికి దిగారు. ప్రభుత్వం ఆదేశాలతో ఏకంగా అధికారులే దీనికి ఒడిగట్టారు. స్మృతివనం ఎవరు కట్టారో ప్రజలకు తెలియదా?' అని వైఎస్ జగన్ ప్రశ్నించారు.

## శ్రీ అష్టలక్ష్మి యాగం కోసం చేసే 2 ఎకరాల స్థలాన్ని శుభ్రం చేసిన శ్రీ అష్టలక్ష్మి కమిటీ నిర్వాహకులు.



ఎటపాక(జనం రిపోర్టర్ ): గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి అల్లూరి జిల్లా ఎటపాక మండలం శ్రీ సీతారాముల వారు నడయాడిన ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే 2 ఎకరాల స్థలాన్ని శ్రీ అష్టలక్ష్మి యాగం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ వారి ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని శ్రీ అష్టలక్ష్మి యాగ కమిటీ వారు దగ్గరుండి 2ఎకరాల స్థలాన్ని ప్రోక్లైనర్ ద్వారా జామాయిల్ మోట్లను తొలగించి శుభ్రపరచడం జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ, మార్చి రెండవ తేదీ న శ్రీ





అష్టలక్ష్మి యాగం నిర్వహించే స్థలములో 108 జంటలతో, నాగలితో దుక్కిని కదిలించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, నక్కా భాస్కరరావు ( రిటైర్డ్ డి ఈ పంచాయతీరాజ్ ) గాదె మాధవరెడ్డి ( పట్టణ సంఘ సేవకుడు ) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, ముదునూరి జగన్నాథ రాజ్, రాజేంద్రప్రసాద్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే గిట్టని వారే ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారు బీసీ సమాజ్ ఆత్మకూరు మండలం అధ్యక్షులు రమేష్ యాదవ్




ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి బీసీ అయినందువల్లే ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని బీసీ సమాజ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు రమేష్ యాదవ్ అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బీసీ ఎస్సీ మైనార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకని ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయనకు ఎమ్మెల్యే పదవి దక్కడం పట్ల కొందరు కడుపుమంటతో ఉన్నారని ఆరోపించారు. ఎట్లాగైనా ఆయనకు మంత్రి పదవి రాకుండా చేయాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారని వారి ప్రయత్నాలు సాగవని హెచ్చరించారు. ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అంతా కలిసి తమ సత్తా ఏంటో రాబోయే స్థానిక ఎన్నికల్లో చూపిస్తామన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆయనకు మంత్రి పదవిలో చోటు దక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొదటిసారిగా మక్తల్ లో బీసీకి అవకాశం రావడానికి చూసి కొందరు ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఆయనను ఎలాగైనా అవినీతిలో ఇరికించి ఆనందపడాలనే వారి ఆశలు నెరవేరవని అన్నారు. మరొకసారి ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. 80% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు 10 శాతం ఉన్న ఓసీలు రాజ్యాన్ని తమ చేతిలోకి ఇలాగే వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో బీసీ ఎస్టీ ఎస్టీ మైనార్టీల అందరు కలిసి అగ్రవర్ణాల నుండి రాజ్యాధికారాన్ని లాక్కుంటామని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పైన అవాకులు చెవాకులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ నాయకులు సంగెపాగు వంశీ,గడ్డం శ్రీకాంత్, ఎండి రఫిక్, కృష్ణ కాంత్,ఆనంద్ రమేష్, వడ్ల శేఖర్, బందేన్న, రవితేజ ముదిరాజ్, శరత్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న సిపిఐ నాయకులు పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వి వాదం



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):ఆత్మకూరు పట్టణంలోని బాబా కాలనీలో మాజీ ఎంపీపీ రోడ్డు వాక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు సిపిఐ నాయకులు తో కలిసి సోమవారం నిర్మాణాలు ఆపాలంటూ పనులను అడ్డుకున్నారు. మాజీ ఎంపీపీ ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పనులను అడ్డుకోవద్దు నాయకులను కోరారు దీంతో పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.ఆత్మకూర్ మున్సిపాలిటీలోని బాబా కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని ఆపదల చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు మాట్లాడుతూ తేదీ 22 జనవరి 2025 శనివారం మున్సిపల్ కమిషనర్ నోటీసులు జారీ చేసిన మళ్లీ పనులు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా డిసెంబర్ 22 2024 రోజు100 డయల్ కు కాల్ చేసిన ఇప్పటివరకు సమాధానం చెప్పని పోలీసులు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనుకు అనుకూలంగా పనులు చేసుకోవాలని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని ఆపుదల చేసేందుకు సహకరిస్తున్న పోలీసులు ఇలాంటి ప్రయత్నాలు మానుకోవాలని కోరారు.ఆత్మకూర్ కమిషనర్ బాబా కాలనీలో పనులు ఆపాలని నోటీసు ఇచ్చిన పని చేస్తున్న వారిని ఆపకుండా అందుకు సహకరిస్తూ ఆత్మకూరు ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు ఆక్రమణదారులకు అనుకూలంగా మాట్లాడుతూ, ఆ స్థలానికి వెళ్లకూడదని పోలీసులు జులూమ్ ప్రదర్శిస్తున్నారు. అక్రమ దారులకు పోలీసులు సహకరించడం పై విజయ రాములు అసహనం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శ్రీహరి ,అబ్రహం, భాస్కర్ , కే మోష,రవీందర్, ఎండి కుతుబ్ శ్యాంసుందర్, సౌలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



OFFICE OF THE ATMAKUR MUNICIPALITY
WANAPARTHY:: DISTRICT

SHOW CAUSE NOTICE

Notice No: G1/UC/TPS/21/ATK/2025 Date: 22-02-2025

Sub:- Atmakur Municipality - Town Planning Section - To Stop Construction Activities At Atmakur Municipality - Notice - Issued - Regarding.

Ref: 1)Complaint Petationor Dt: 19-12-2024 Mr.Ravinder. And 09.01.2025
2) Complaint Petationor Dt:19.12.2024 Mr.Vijey Ramulu.
3) This Office Notice G1/824/6/2024 Dt:20.12.2024.
4) This Office Notice G1/824/7/2024 Dt:02.01.2025 Hering.
5) Mr.N Srinivasulu & Brothers Reply on 18.01.2025


* * *

Through the reference 1st cited, Complaint petition submitted by Sri. Ravinder S/o Hanmanthu, Sri .Vijay Ramulu S/o Makthakal have filed a complaint against the construction taken by Sri N.Srinivasulu&Brothers S/o N.Dakshinamurthy And to take necessary action.

Therefore, you are hereby directed to stop the work forthwith and show cause by a written statement within (7) days from the date of receipt of this notice why the construction made by you shall not be removed, failing which necessary action will be initiated following due process of law.

Commissioner
Commissioner
Atmakur Municipality

# ఓటు వేయడం బాధ్యత



బాపట్ల :-(జనం రిపోర్టర్ ):ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొని, అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్,స్వీప్ నోడల్ అధికారి పద్మ పిలుపునిచ్చారు. అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిడ విళ్ళుతుందని ఆమె చెప్పారు.సోమవారం స్వీప్ మరియు ఎన్నికల నిఘా వేదిక ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య ర్యాలీ నిర్వహించార వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంలో పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. చిన్న పొరపాటు చేసినా, ఓట్లు మురిగిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఓటర్లు తమ ప్రథమ ప్రాధాన్యతా ఓటును తప్పనిసరిగా వేయాలని కోరారు.ఈ ర్యాలీలో వ్యవసాయ




ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంకా కళాశాల అధ్యాపకులు ఆచార్య రవి బాబు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై మక్తల్ ఎమ్మెల్యే ప్రచారం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి తరుపున ప్రచారంలో పాల్గొన్న సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జిల్లా న్యాయస్థానంలో, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి వూట్కూరికి ప్రతి పట్టబద్రుడున్నీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి గారు, టి యు ఎఫ్ ఐ డి సిచైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ ఆత్మకూర్ మండల ముఖ్యనాయకులు సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్ లను సద్వినియోగం చేసుకోవాలి




రేపల్లె. ,(జనం రిపోర్టర్ ):మండలంలోని పల్లపట్ల, గరువుపాలెం, ఆడవులదీవి సచివాలయాల్లో ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసినట్లులి ఎంపీడీవో నర్రానాగలక్ష్మి సోమ ఎక్వారం తెలియజేశారు. మీ యొక్క ఆధారలి కార్డులో తప్పులు సరి చేసుకొనుట మరియు నూతన ఆధార్ కార్డులు కొరకై దరఖాస్తు చేసుకొనుటకు ఆధార్లి సెంటర్లను ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు .ఈ అవకాశాన్ని మండల ప్రజలులి సద్వినియోగపరుచుకోవాలి అన్నారులి.

# అక్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖ నోటీసులు ఇచ్చిన ఆగని కబ్జాలు

### చోద్యం చూస్తున్న మున్సిపల్ శాఖ
### చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉదృతం
### కె.విజయరాములు.సిపిఐ జిల్లా కార్యదర్శి




ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):భూ కబ్జాదారుల మాఫియా మాయాజాలంలో ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రోడ్లకు కూడ వదలడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు ధ్వజమెత్తారు.సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీ ఎదుట అక్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖను విడుదల చేసి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కే. విజయరాములు మాట్లాడుతూ,ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అమరచింత మెయిన్ రోడ్డు పక్కన 504,505 సర్వే నంబర్లలో ప్లాట్లకు సంబంధించిన ఇరవై ఫీట్ల రోడ్డుపై ప్రముఖ రాజకీయ నేత,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాస్ అక్రమంగా భవనం నిర్మించడానికి పిల్లర్లు నిర్మించడం చాలా బాధాకరమని అన్నారు. ఇట్టి అక్రమ కట్టడాలపై సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తే కమిషనర్ నోటీసులు జారీ చేశారని కానీ అక్రమ కట్టడాల నిర్మాణం మాత్రం ఆగడం లేదని వాపోయారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్న ప్రభుత్వాధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు లేవన్నారు. ప్రభుత్వ స్థలాలు భూములు అన్యాక్రాంతం అయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని ప్రభుత్వం చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం విచారకరమన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీహరి, అబ్రహం, మోష, భాస్కర్, కుతుబ్, సురేష్, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ,ఆర్.ఎన్, కుమార్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశి విశ్వేశ్వర శివలయం శివలింగ ప్రతిష్టాపనలో పాల్గొన్న రామగుండం మనాలి ఠాకూర్...





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 24. రామగుండం పట్టణంలోని పవర్ హౌస్ కాలనీలోగల శ్రీ కాశి విశ్వేశ్వర శివాలయంలో భక్తిశ్రద్ధలతో శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై, శివలింగ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, “శివలింగ ప్రతిష్టాపన ద్వారా ఈ ఆలయం మరింత శోభాయమానంగా మారి భక్తులకు ఆధ్యాత్మికతను అందిస్తుంది. భగవంతుని కృపతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.

## గృహాల్లోను, సమాజంలోనూ మంచి వాతావరణ కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం



రేపల్లె ,(జనం రిపోర్టర్ ):పిల్లలు పాఠశాలకు సంసిద్ధం కావటానికి సమాజంలోనూ, ఇం సూటిలోనూ తగిన వాతావరణం సృష్టించటం కోసం పాఠశాల సంసిధత ఉత్సవం నిర్వహణకు అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాట్లు గురుంచి వివరించి తదుపరి వారి చేత పాఠశాల సంసిధత ఉత్సవం ను డెమో చెపించటం జరిగింది.గ్రాడ్యుషన్ డే ఇ సి సి ఇ డే న్యూట్రిషన్ వీక్ మొదలగు కార్యక్రమాలను నిర్వహించటం లో పాటించవలసిన మెలకువలు ను వివరించటం జరిగింది.ఈ రోజు హార్టఫుల్నెస్ సంస్థవారు మెడిటేషన్ పై కోర్స్ నిర్వహించి వివరించి ఎక్స్ఎర్ సైసెస్ చెపించినారు.ప్రాజెక్ట్ పరిధిలో రేపల్లె మండలం నందు ఎంపిహెచ్స్ 3 వ వార్డ్ నందు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, ఎస్ ఎస్ ఎస్ ఎం ఎల్ హెచ్ స్ రేపల్లె నందు 45 మంది కార్యకర్తలకు, ఉల్లిపాలెం జడ్పీహెచ్ స్ నందు రెండు బ్యాచ్ లలో 92 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం కు హాజరు అయినారు.పాల్గొన్నవారు డి ఆర్ పి లు ఎం సుచిత్ర - సి డి పి ఓ వి వి సుబ్బారావు - ఎస్ జి టి టి సురేష్ బాబు - ఎస్ జి టి శివ జ్యోతి - సూపెర్వైసర్.ఇందిరా - హార్టఫుల్నెస్ నుండి మరియు అంగన్వాడీ కార్యకర్తలు...

## సంక్షేమ పథకాల పెంపు కోసం భవన నిర్మాణ కార్మికులు సమర శీల పోరాటాలకు సిద్ధంకండి.ఎం హన్మేష్ రాష్ట్ర అధ్యక్షులు




వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణ ప్రగతి శీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(టి యు సి ఐ)వనపర్తి జిల్లా 3 వ మహాసభ జిల్లా కేంద్రంలోని యాదవ భవన్ లో సోమవారం జరిగింది. ఈ సభకు అధ్యక్షత కిష్టన్న వహించగా ముఖ్య వక్తగా హన్మేష్, సాంబ శివుడు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు పి అరుణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సి రాజు లు హాజరై మాట్లాడుతూ దేశంలో భవన నిర్మాణ రంగం వ్యవసాయ రంగం తర్వాత రెండవది మన రాష్ట్రంలో సుమారుగా 30 లక్షల మందికి పైగా జీవిస్తున్నారు వీరి కోసం 1996లో చట్టం వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో 2009 నుండి అమలు



లోకి వచ్చింది. నిర్మాణ రంగా కార్మికుల యొక్క తెలివి చాలా అమూల్యమైనది దేశంలో తాజ్ మహల్, బాక్రానంగల్ కూతుబ్మినార్ నుండి రాష్ట్రంలో ఉన్న జూరాల ప్రాజెక్ట్, నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యామ్ ల వరకు వాటి నిర్మాణం లో శ్రమ చేసిన వారు భవన నిర్మాణ కార్మికులు కానీ అలాంటి భవన నిర్మాణ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలు కొనింటిని సహజ మరణం, ప్రమాద మరణం కు ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రవేట్ ఇన్సూరెన్సు కంపెనీలకు ఇవ్వడానికి పునుకున్నారు. వాటిని విరామించుకోవాలని ప్రభుత్వానికి ఈ సందర్బంగా డిమాండ్ చేస్తునమని అన్నారు. సంక్షేమ బోర్డులో జమ అయిన నిర్మాణ కార్మికుల డబ్బులను నిర్మాణ కార్మికుల కోసం మాత్రమే ఖర్చు చేయాలనీ సూచించారు. అదే విదంగా 2009 నుండి ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా లో మన తెలంగాణ ప్రగతి శీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘ%శీ% ఆధ్వర్యంలో వేలాది మంది కార్మికులకు కొన్ని వేల కోట్ల రూపాయలను ఇప్పించడంలో మన సంఘ%శీ% ముందు వరసలో ఉంది. అలాగే కార్మికుల పెండింగ్ దరఖాస్తుల విషయం లో కూడా కార్మికులను తీసుకెళ్లి అధికారులను నిలదీసి సమస్యలు పరిష్కరించడం లో కూడా మన సంఘ%శీ% ముందు ఉన్నదని తెలిపారు. మన సంఘ%శీ% ఇచ్చే పిలుపులో కార్మికులంతా వచ్చి మన హక్కులను సాధించుకోవలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు కే రాజన్న, టి యు సి ఐ జిల్లా నాయకులు గణేష్ లు మాట్లాడారు. తదనంతరం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ ప్రగతి శీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘ%శీ%(టి యు సి ఐ)నూతన జిల్లా కమిటీ అధ్యక్షులు గా మామిడిమాడా కిష్టన్న, ఉపాధ్యక్షులు గా వాకిటి రంగన్న ప్రధాన కార్యదర్శి గా సి రాజు అమరచింత, సహాయ కార్యదర్శి గా చెన్నయ్య ఆత్మకూర్,కోశాధికారి గా మన్నెం అమరచింత మండలం,కార్యవర్గ సభ్యులుగా తిరుపతి,కావాలి రాజు, యాదయ్య, రవీందర్ గౌడ్, జిలాని, చుక్క నరేష్, కొండన్న,రాములు,అశోక్, బుచ్చన్న,మొత్తం 15 మంది ఇద్దరు కో అప్షన్ తో కలిపి 17 మంది తోటి కమిటీ ఎన్నకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో టి యు సి ఐ జిల్లా నాయకులు సామెలు, భక్తరాజు, శ్రీను, రాజు, నాగయ్య, నాగన్న, మసన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని




రేపల్లె. (జనం రిపోర్టర్ ):సుధీర రాజకీయం అనుభవంతో మంత్రిగా పనిచేసిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పట్టభద్రులంతా సైనికుల్లా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు ఇవ్వాలని మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ వేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు ను గేలిపించాలి

రేపల్లె (జనం రిపోర్టర్ ):పట్టభద్రులందరు నిజాయితిగా ఉండే పిడిఎఫ్ అభ్యర్థి కేవస్.లక్ష్మణరావుకి 1వ ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ప్రజాసంఘాలు ప్రచారం...రైతుసంఘం నాయకులు పి.నరసింహారావు పిలుపులి... నిజాంపట్నం మండలం పరిధిలో ప్రచారం ఆనంతరం సమావేశంలో పి.నరసింహారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ,గుంటూరు జిల్లాల్లో వివిధ ప్రజాసమస్యలు మీద నిరంతరం ఉద్యమాల్లో ఉంటూ ఎమ్మెల్సీగా శాసనమండలి సమావేశాల్లో రైతాంగ సమస్యలు,వ్యవసాయ సమస్యల మీద నిరంతరం అధికారులతో మాట్లాడటం వ్యవసాయ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించేలాగా కెఎస్.లక్ష్మణరావు విశేష కృషి చేస్తున్నారు,శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ,నిరుద్యోగ,పెన్షనర్స్, వ్యవసాయ కూలీలు,రైతాంగం సమస్యలపై పిడిఎఫ్ చేస్తున్నా కృషిని పట్టభద్రులందరూ గమనించాలని, ఉపాధ్యాయులు,పట్టభద్రులకు కేటాయించిన స్థానాల్లో రాజకీయపార్టీలు జొరబడటం ద్వారా ప్రజలహక్కులు హరించబడతాయి,ఈ నేపథ్యంలో లక్ష్మణరావు గెలుపు అంటే పట్టభద్రులు అందరు గెలుపుని ప్రజలా గొంతుకను శాసనమండలిలో వినిపించాలంటే లక్ష్మణరావు గెలుపు ఆవసరమని అన్నారు,27వ తేదీ జరుగుతున్న శాసనమండలి పోలింగ్ లో కెఎస్.లక్ష్మణరావు గారికి ఒకటో ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో మండలంలో గ్రాడ్యుయేట్ ఓటర్లని కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్,ప్రజాసంఘాల నాయకులు ఎన్.బాబురావు,కే.ఆనంద్, బి.రత్నరాజు,కే.సాయిప్రసాద్,రాజారావు తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ లో విభా ఎరుడైట్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

**12 వ సీనియర్ స్టేట్ లెవెల్ ఉమెన్ ఛాంపియన్ షిప్ కడప బాలికలు కైవసం**

**అభినందించిన విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయ భాస్కరరావు**







నందలూరు,(జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12 వ సీనియర్ స్టేట్ లెవెల్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ టెన్నిస్ బాల్ క్రికెట్ లో స్థానిక విభ ఎరుడైట్ స్కూల్ విద్యార్థిని వేపగుంట హనీ ప్రియాంక కడప జిల్లా బాలికల టీం నందు ఆడి అత్యుత్తమ ప్రదర్శనతో జట్టు విజయానికి కృషి చేసింది. తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగినటువంటి 12 వ సీనియర్ స్టేట్ లెవెల్ చాంపియన్ షిప్ ను కడప జిల్లా బాలికల జట్టు మొదటి స్థానమును కైవసం చేసుకున్నది. ఈ ఛాంపియన్ షిప్ కు రాష్ట్రంలోని అన్ని జిల్లాల టీములు బాలుర, బాలికలు టీంలు పాల్గొనగా బాలికల టీము ప్రతిభ కనబరచి ఫైనల్ మ్యాచ్ లో నెల్లూరు వర్సెస్ కడప తలపడగా కడప బాలికల టీం ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ పోటీలలో నందలూరు మండలంలోని విభా ఎరుడైట్ స్కూల్ విద్యార్థిని వేపగుంట హనీ ప్రియాంక ప్రశంస పత్రం మెడల్ లు రాష్ట్రస్థాయి అధికారులు చేత అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం విభ ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయ భాస్కర్ రావు మెమొంటో అందజేసి అభినందించారు. స్కూల్లో జరిగిన అభినందన సభ లో మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల్లో కూడా రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఏ క్రీడల్లో అయితే ఆసక్తి ఉంటుందో ఆ క్రీడల్లో శిక్షణ పొందితే తప్పక విజయం సాధిస్తారని సూచించారు. అభినందన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ చొప్పా సుజాత రెడ్డి, ఫైనాన్స్ ఇంచార్జ్ బి. సుజాతమ్మ, కో-ఆర్డినేటర్ తుమ్మల అమర్నాథ్ ఉపాధ్యాయ బృందం హనీ ప్రియాంకకు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కె.సుజాత, ఏ లక్ష్మి, టి. పద్మావతి,మాధవి, పఠాన్ షహనాజ్ ఖానమ్, లింట థామస్, నోబియా, లీజా,అభిషేక్,బలరాం, నరసింహారావు,ఎం.శివయ్య, నాయన పల్లి సాయి లలిత్, ఆఫీస్ ఇంచార్జ్ ధార విజయ్ కుమార్, ఫ్లోర్ ఇంచార్జ్ బూదేల ప్రభాకర్, ఆఫీసు సిబ్బంది చంగల్ రాయుడు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన..!! వాబుపేట్ మండల కాంగ్రెస్ వర్కింగ్

**ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ వికారాబాద్ జిల్లా రిపోర్టర్ క్యు న్యూస్ వెంకట్..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):సోమవారం హైదరాబాద్ లో తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసి. శాలువాతో సత్కరించి. నవపేట్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించి కాంగ్రెస్ పార్టీ పనిచేసే కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని మల్లన్నతో వివరించారు. అలాగే పలు అంశాలపై చర్చించారు. మండల లో మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో పని చేసిన కార్యకర్తలకు నాయకులకు, సరైన న్యాయంతో పాటు తగు గుర్తింపు కల్పించాలని.అదే విధంగా పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానంతో కూడిన పదవులతో గౌరవించి, వారి శ్రమకు గుర్తింపు ఉండాలని. కార్యకర్తలు కోరుకున్న స్థానాల్లో ఉంచాలని కొండల్ యాదవ్ మల్లన్నతో వివరించారు.

## అసత్య ప్రచారాలతో బిజెపి గెలుపును ఆపలేరు బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):పట్టభద్రుల ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి పై దుష్ప్రచారం చేస్తూ కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా చొప్పదండి పట్టణంలోని 2, 3వ వార్డ్ లో పట్టభద్రుల్ని కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని అన్ని సర్వేలు చెప్తుంటే ఎలాగైనా ఆ గెలుపును అడ్డుకోవాలని కాంగ్రెస్ చూస్తుందని, ఇప్పటికే ప్రజా క్షేత్రంలో పట్టభద్రుల,ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాటాలు చేసింది బిజెపియేనని గ్రహించిన మేధావులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించి గుణపాఠం చెప్పే విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్, మంచికట్ల మల్లేశ్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, అనూకారి సాయికృష్ణ, చల్ల అనూష్, గంగు సంపత్, పూదరి మధు, కోటగిరి ప్రశాంత్, శ్రీగాథ హరీష్, కొక్కుల ప్రణీత్, జాగిరి రాజేందర్, కొత్త అఖిల్, బొడిగే ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి వంచనకు గురికాకుండా ఉండాలంటే బిజెపి పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి...

**డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో**

**బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి....**





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి:24 టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇస్తే ఆయా వర్గాలకు ప్రాతినిధ్యం వహించిన గత పార్టీల ఎమ్మెల్సీలు గ్రాడ్యుయేట్లకు, టీచర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని, మరోసారి వంచనకు గురికాకుండా ఉండాలంటే బిజెపి పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ ఓటర్లను అభ్యర్థించారు.కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం నియోజకవర్గ డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంధ్యారాణి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ల, టీచర్ల సమస్యల పరిష్కారం కావాలంటే నీతి, నిజాయితీపరులు, సేవ తత్పరత కలిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయా నియోజకవర్గాల ఓటర్లను కోరారు. బిజెపి రాష్ట్ర నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర అధినాయకులు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను రూపొందిస్తున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చే సమర్థవంతమైన మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ వైపు దూసుకెళ్తుందన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వాలను ఏర్పాటు చేసే పార్టీలను నమ్మవద్దని, రెండు పర్యాయాలు టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఇచ్చారని ఈసారి బిజెపి అవకాశం ఇచ్చి గ్రాడ్యుయేట్స్, టీచర్స్ తమ తమ హక్కులను కాపాడుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన ఆయా ఓటర్లను అభ్యర్థించారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు కందుల పోశం, అసెంబ్లీ గ్రాడ్యుయేట్స్ కన్వీనర్ లు గుండెబోయిన భూమయ్య, మచ్చ విశ్వాస్, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, రాజ్ కుమార్ చారి, అరవింద్ రెడ్డి, మామిడి వీరేశం, బండారి శ్యామ్, పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వేములవాడ దేవస్థానానికి తరలివెళ్లారు. పారిశుద్ధ్యసిబ్బంది.....

రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భారీ సంఖ్యలో భక్తులు విచ్చేయనున్న దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణలో పాలు పంచుకోవడానికి జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం సిబ్బంది సోమవారం తరలివెళ్లారు. పారిశుద్ధ్య పర్యవేక్షకుడు జి. శ్రీనివాస్ రెడ్డి, 25 మంది సిబ్బందితో పాటు ఒక ట్రాక్టర్ కూడా బయలు దేరి వెళ్ళింది. ఈ నెల 28వ తేదీ వరకు వేముల వాడ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో పారిశుద్ధ్య విధులు నిర్వహించనున్నారు.

## శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన మనాలి ఠాకూర్....

రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 24 :పెద్దపల్లి రామగుండం మండలం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ 9వ. డివిజన్ జనగామ గ్రామంలో గల శ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన మనాలి ఠాకూర్ మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ గారు శివలింగాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆశీర్వాదాలను పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులు, గ్రామ ప్రజలతో మాట్లాడి శివరాత్రి వేడుకల నిర్వహణ, భక్తుల రాకపోకల సౌకర్యాలు, నీటి, విద్యుత్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, శివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూస్తాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుని,అవసరమైన చర్యలు తీసుకుంటాంఅని తెలిపారు.ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించేందుకు శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, ఆలయ అభివృద్ధికి సంబంధించి ప్రజాప్రతినిధులు, భక్తులతో కలిసి కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ మాజీ కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు, హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు, అధికార ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్శనలో మనాలి ఠాకూర్ భక్తులతోపాటు శివనామస్మరణ చేయడం , ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించడం, శివరాత్రి ప్రత్యేక హారతి కి హాజరుకావడం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## సద్గురు సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు సతీమణి మనాలి ఠాకూర్....

రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 24. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు లంబాడి తండా లో సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మనాలి ఠాకూర్.అంతర్గాం మండలం లంబాడి తండా లో సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై, భక్తులతో కలిసి సేవాలాల్ మహారాజుకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, "సద్గురు సేవాలాల్ మహారాజు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా సమస్త ప్రజలకు ఆదర్శంగా నిలిచిన మహానుభావుడు. ఆయన బోధనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. సేవా మార్గంలో అందరూ నడవాలని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని" అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## : - ఎల్లకొండ గ్రామంలో 2:45 నిమిషాలకె మూతపడిన పశువుల ఆసుపత్రి..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):పశువుల ఆసుపత్రిలో సిబ్బంది సాయంత్రం వరకు ఉండవలసింది పోయి మధ్యాహ్నానికే మూతపడుతున్నటువంటి సంఘటనలు వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలో నెలకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... పశువుల ఆసుపత్రి సిబ్బంది ఉదయం 9 గంటలకు వచ్చి మధ్యాహ్నానికే వెళ్లిపోవడం జరుగుతుందని ఆరోపించారు. సోమవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో పశువుల ఆసుపత్రిని రెండు గంటల 45 నిమిషాల లోపే మూసి వేయడం జరిగిందని పేర్కొన్నారు. వేసవికాలంలో పశువులకు ఏదైనా సమస్య వస్తే అందుబాటులో ఉండవలసిన వైద్య సిబ్బంది ఇలా మధ్యంతరంగా వెళ్లిపోవడం ద్వారా పశు వులకు ఎక్కువగా అపాయం జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. పశువులు ఎప్పుడు ఏ సమయంలో ఇలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేనిది కాబట్టి పశువుల ఆసుపత్రి వైద్యులు అందుబాటులో ఉండకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువుల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సాయంత్రం వరకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వెళ్లిపోవడం ద్వారా పశు వులకు ఎక్కువగా అపాయం జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. పశువులు ఎప్పుడు ఏ సమయంలో ఇలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేనిది కాబట్టి పశువుల ఆసుపత్రి వైద్యులు అందుబాటులో ఉండకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువుల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సాయంత్రం వరకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తాపీ మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో నిరసన



మొగల్తూరు (జనం రిపోర్టర్ ): తహసిల్దార్ కార్యాలయం ఎదుట మొగల్తూరు మండల భవన నిర్మాణ కార్మికులు సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ కడలి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో 50 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి పని ఆరోగ్య ఆహార భద్రత లేదని వాపోయారు. ఏఐటియుసి ఐదు దశాబ్దాలుగా పోరాటం చేసి 1996లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ద్వారా భవన నిర్మాణం కార్మికుల సంక్షేమ చట్టం తీసుకువచ్చారన్నారు. 2014 -19 సంవత్సర కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా కొన్ని సంక్షేమ పథకాలు అందించిందని వివిధ పథకాలలో గతంలో చెల్లించే ఆర్థిక సాయం మొత్తాన్ని పెంచిందని వారు తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన గత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల నిర్లక్ష్యం చేస్తూ ఆ చట్టాలను రద్దు చేసిందని తిరిగి ఆ చట్టాలను పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాయి తాపీ మేస్త్రీ ల సంఘం అధ్యక్షులు చల్లా. మురళీ కృష్ణసెక్రటరీ షేక్.ప్రసాద్వాటాల.రాము, పోతురెడ్డి. ముత్యాలరావు,నామన.సత్యనారాయణ, పిప్పళ్ళ.వెంకట ప్రకాష్ బాబు,పండిత్.జవహర్ లాల్ నెహ్రూ సింగ్, అయిశెట్టి సూర్యనారాయణ, అడ్డాల ధన శివ బాలకృష్ణ,మండ.శ్రీను, తివారి.శ్రీను,కడియం.సత్యనారాయణ, నక్క నరసింహారావు దూడే.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## మెజీషియన్స్ డే వేడుకలలో 'రాజా'కు ఘనంగా సన్మానం....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 24. స్థానిక ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆత్మీయంగా సన్మానించారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు పిసి సర్కార్ (సీనియర్) జయంతిని పురస్కరించుకుని, వరంగల్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాలుగా ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్న గోదావరిఖనికి చెందిన సీనియర్ మెజీషియన్ మేజిక్ రాజాను ఈ వేడుకలలో అతిథులు, సభ్యుల చేతుల మీదుగా పూలమాలలు, శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఏ.దశరథం, జే. శ్రీనివాస్ రెడ్డి, మార్త రవి, కే.ఆనంద్, ఆర్.నారాయణ, అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం కళ్యాణ్, పీ.జయకర్, సభ్యులు జీ.రాజశేఖర్, బీ.వినయ్ లాజరస్, డీ.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు నష్ట పరిహార చెక్కులను తాండూర్ సబ్



కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నష్టపరిహారం పొందిన రైతులు తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.దుద్యాల మండలం, హకీంపేటలో 93.16 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్కుకు 62 మంది రైతులు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, టీజీఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటి శారద, అసిస్టెంట్ జాయిన్ మేనేజర్ అజీమా సుల్తానా, గ్రంథాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి,దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు ను గెలిపించాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):పట్టభద్రులందరు నిజాయితిగా ఉండే పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్.లక్ష్మణరావుకి 1వ ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ప్రజాసంఘాలు ప్రచారం...రైతుసంఘం నాయకులు పి.నరసింహారావు పిలుపులి... నిజాంపట్నం మండలం పరిధిలో ప్రచారం ఆనంతరం సమావేశంలో పి.నరసింహారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ,గుంటూరు జిల్లాల్లో వివిధ ప్రజాసమస్యలు మీద నిరంతరం ఉద్యమాల్లో ఉంటూ ఎమ్మెల్సీగా శాసనమండలి సమావేశాల్లో రైతాంగ సమస్యలు,వ్యవసాయ సమస్యల మీద నిరంతరం అధికారులతో మాట్లాడటం వ్యవసాయ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించేలాగా కెఎస్.లక్ష్మణరావు విశేష కృషి చేస్తున్నారు,శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ,నిరుద్యోగ,పెన్షనర్స్, వ్యవసాయ కూలీలు,రైతాంగం సమస్యలపై పిడిఎఫ్ చేస్తున్నా కృషిని పట్టభద్రులందరూ గమనించాలని, ఉపాధ్యాయులు,పట్టభద్రులకు కేటాయించిన స్థానాల్లో రాజకీయపార్టీలు జొరబడటం ద్వారా ప్రజలహక్కులు హరించబడతాయి,ఈ నేపథ్యంలో లక్ష్మణరావు గెలుపు అంటే పట్టభద్రులు అందరు గెలుపుని ప్రజలా గొంతుకను శాసనమండలిలో వినిపించాలంటే లక్ష్మణరావు గెలుపు ఆవసరమని అన్నారు,27వ తేదీ జరుగుతున్న శాసనమండలి పోలింగ్ లో కెఎస్.లక్ష్మణరావు గారికి ఒకటో ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో మండలంలో గ్రాడ్యుయేట్ ఓటర్లుని కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్,ప్రజాసంఘాల నాయకులు ఎన్.బాబురావు,కే.ఆనంద్, బి.రత్నరాజు,కే.సాయిప్రసాద్,రాజారావు తదితరులు పాల్గొన్నారు...

# మురుగు నీరే శరణ్యం







వేలేరుపాడు (జనం రిపోర్టర్ ):వేలేరుపాడు మండలం తాట్కూరుగొమ్ము గ్రామ పంచాయతీ పరిధిలోని యర్రబోరు ప్రాథమిక పాఠశాలలో చేతి పంపు సరిగా పనిచేయక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు, వంట చేయాడానికి వేరొక పంపుల వద్దకు వెళ్లి వంట వారు నిత్యం నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు, ఈ పాఠశాల చేతి పంపు నుండి నీరు సరిగా రావడం లేదు, ఎంత సేపు కొట్టినా నీరు రాకపోగా మురుగు నీరు వస్తుంది, ఆ వచ్చిన నీటి నుండి విపరీతమైన దుర్గంధం వెదజల్లుతుంది,ఆ చేతి పంపు ప్రక్కనే సెప్టిక్ ట్యాంక్ ఉండటం మూలంగా ఆ నీరు అలా వస్తున్నాయి అని విద్యార్థుల తల్లిదండ్రులు




అంటున్నారు,2014 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి పాఠశాలకు రక్షిత మంచినీటి పథకం లో భాగంగా మోర్టర్ లను మంజూరు చేసి విద్యార్థులకు సురక్షితమైన నీరుని అందించారు, కానీ ఈ మోర్టర్లు తరువాత రెండు సంవత్సరాలు మాత్రమే పనిచేసాయీ, అవి పాడై పోయి భూమిలో కూరుకు పోయాయి, వాటిని తిరిగి బైటికి తీసి మరమ్మత్తులు చేసే నాథుడే లేకుండా పోయాడు, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఆ యొక్క మోర్టర్ ని బాగు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



మొగల్తూరు(జనం రిపోర్టర్ ):మొగల్తూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మొగల్తూరు మండల ఎంపీపీ అందే సూర్యవతి భుజంగరావు అధ్యక్షతన మండల పరిషత్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని ఆయా శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై ప్రగతి నివేదికలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు జడ్పిటిసి తిరుమని బాపూజీ వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కౌరు సీతామహాలక్ష్మి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాని ఆయా శాఖల అధికారులు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు పాల్గొన్నారు

# ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం బాపట్ల జిల్లాలో పెంచడానికి సచివాలయాల స్థాయిలో సర్వే నిర్వహించాలి కలెక్టర్ జె వెంకట మురళి

**ఉద్యాన పంటల సాగుపై అనుబంధ శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.**



(జనం రిపోర్టర్ ):ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ప్రధానంగా మిర్చి, పసుపు, అరటి కూరగాయలు, బొప్పాయి పంటలు సాగుతున్నాయన్నారు. ఇప్పటికే 50,965 ఎకరాలలో సుమారు 45 వేల మంది రైతులు ఉద్యాన పంటలను సాగు చేస్తున్నట్లు వివరించారు. తీర ప్రాంతాలలో పూల మొక్కలు విస్తారంగా సాగు అవుతున్నాయన్నారు. ప్రస్తుతం 15 రకాల పంటలు సాగు చేస్తుండగా వాటి సంఖ్య మరింత పెరగాలన్నారు. ఉద్యాన పంటలు ఎన్ని ఎకరాలలో సాగుతుంది, సొంత భూమి ఉన్న రైతుల సంఖ్య, కౌలు రైతుల సంఖ్య, భూమి వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సచివాలయాల స్థాయిలో 4.50 లక్షల కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. సమగ్ర సమాచారం కొరకు క్షేత్రస్థాయిలో ఇంటింటా సర్వే చేయాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేస్తున్న వారిని గుర్తించి, వారికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకునేలా రైతులకు శిక్షణ ఇవ్వాలన్నారు. పంట దిగుబడి రాగానే వారి ఉత్పత్తులను విక్రయించుకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. మార్కెటింగ్ శాఖ, సహకార శాఖ, డి ఆర్ డి ఏ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. హెూల్ సేల్ వ్యాపారికి రైతులను అనుసంధానించడం, ఆన్ లైన్ వ్యాపారాలపై శిక్షణ ఇప్పించాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులందరినీ రైతు ఉత్పత్తి సంఘాలలోకి సభ్యులుగా చేర్చాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు సాగు చేసే ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రైతులను గుర్తించి వారికి మెలకువలను నేర్పాలన్నారు. సంస్థాగత నిర్మాణం కొరకు అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. డ్వామా శాఖ అధికారులు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పంటల సాగు పెంచాలన్నారు. ఉన్నతి పథకాన్ని వారికి వర్తింప చేయాలన్నారు. పంటల సాగులో ప్రోత్సాహానికి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలన్నిటిని వారికి వర్తింపచేయాలన్నారు. రుణాల పంపిణీతో వారికి ఆర్థిక చేయూత అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా సహకరించాలన్నారు. అంతిమంగా ఉద్యాన పంటల సాగు, ఉత్పత్తులు మరింత పెరిగేలా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ ఏడి జె జెన్నమ్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కు పలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన నవాబుపేట్ బి.ఆర్.ఎస్. మండల అధ్యక్షులు అంతనోళ్ల దయాకర్ రెడ్డి...!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ): నవబు పేట్ మండలంలోని వివిధ గ్రామాలలోని రోడ్డు సమస్యల గురించి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతనోళ్ల దయాకర్ రెడ్డి... వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో రోడ్లు అధ్వానంగా మారాయి. సి సి రోడ్ గుంతలు కావడంతో తో ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ముఖ్యంగా నవపేట్ కేంద్రంలో రోడ్లు అద్వానంగా మారాయి.కావున ఇట్టి విషయము పై తగు చర్య గురుంచి, మేము అనగా ! నవబుపేట్ మండలంలోని బిఆర్ఎస్ పార్టి ప్రెసిడెంట్ పార్టి మా నవబుపేట్ మండలం లోని టౌన్ లో గల రోడ్లు గుంతలు కాంక్రీట్ తేలటముతో, ప్రతి రోజు టూ వీలర్ ప్రయాణికులు పాదాచారాలు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. పులు మామిడి గేట్ నుండి వయా పులుమామిడి, లింగంపల్లి, ఎల్లకొండ నుండి ముబారక్ పూర్ వరకు గల రోడ్లు కూడా గుంతలు కావటము పూర్తిగా శిథిలావస్థలో ఉండటముతో టూ వీలర్ ప్రయాణికులు పదాచారాలు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. పూలపల్లి ఆర్%ు% బి రోడ్ నుండి నారెగుడా , గంగ్యాడ, గొల్లగూడ, ఎల్లకొండ వరకు గల రోడ్ కూడా గుంతలు కావటము తో చాల ప్రమాదాలు జరుగుతున్నాయి, గుబ్బడి పతేపూర్ నుండి గంగ్యాడ వరకు నవాబుపేట్ నుండి చిట్టిగిద్ద, చిట్టిగడ్డ రైల్వే స్టేషన్ రోడ్ వరకు గల రోడ్ కూడా గుంతలు కావటము తో ప్రమాదాలు జరుగుతున్నయి ఇట్టి విషయము పై మా స్థానిక ఎమ్మెల్యేకు ఎన్ని సార్లు విన్నవించిన, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇట్టి విషయము పై తమరు తగిన చర్యలు తీసుకుని మా మండలంలో గల రోడ్. ఇతరత్రా సమస్యలు పరిష్కరించ గలరు. లేదా మేము ఇట్టి విషయము పై ధర్నాలు చేస్తాము. కావున తమరు దయచేసి ఇట్టి సమస్యలు పరిష్కరించగలరు. కోరుతున్నాం. ఈ కార్యక్రమంలోనవబుపేట్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంత్ కుమార్, వడ్ల పురుషోత్తం, ప్రచార కార్యదర్శి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి,జగన్ తదితరులు పాల్గొన్నారు.



# కర్ర సత్యప్రసన్న రెడ్డికి ఘన సన్మానం



కరీంనగర్(జనం రిపోర్టర్ ):హైదరాబాద్ గాంధీ భవన్ లో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ముఖ్య అతిథిగా హాజరై తను మాట్లాడుతు....న్యారీ న్యాయ్ సమ్మేళన్ లో భాగంగా ఇండియా లో ఒక లక్ష మహిళా కాంగ్రెస్ మెంబర్ షిప్ చేపించి తెలంగాణ ను మొదటి స్థానంలో నిలబెట్టి నందుకు జిల్లా అధ్యక్షులను అభినందించడం జరిగినది.అదేవిధంగా మహిళా కాంగ్రెస్ మెంబర్ షిప్ లో కరీంనగర్ జిల్లాను దేశంలో 10 వ స్థానంలో నిలిపినందులకు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో వివిధ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ విక్రయించే పలు దుకాణాలపై అకస్మిక తనిఖీలు



## తనిఖీల్లో దొరికిన 8 కేజీల ప్లాస్టిక్

బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ప్లాస్టిక్ అధికంగా విక్రయించే దుకాణాలపై ఈరోజు సాయంత్రం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆదేశాల ప్రకారం శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణా తనిఖీలు చేపట్టారు. దుకాణదారుల వద్ద నుండి 8 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు పత్రికా సాధనాల ద్వారా సోషల్ మీడియా ద్వారా పురపాలక సంఘము నుండి ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించిన దుకాణదారులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై రాబోయే రోజుల్లో తనిఖీలలో ప్లాస్టిక్ వాడకం చేసే దుకాణాలపై తీవ్ర చర్యలు ఉంటాయని దుకాణదారులకు తెలియపరిచారు.

# వైకాపాను వీడి టిడిపిలో చేరిక ఇది మంచి ప్రభుత్వం అంటూ ఫ్యాన్ ను వీడి సైకిల్ ఎక్కుతున్న వైకాపా నేతలు

**వైకాపా కంచుకోటలను బద్దలు కొడుతున్న మేడా విజయ శేఖర్ రెడ్డి**

**నా రాజకీయ ప్రయాణం అంతా నారా లోకేష్ సారథ్యంలోనే**



నందలూరు,(జనం రిపోర్టర్ ):మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో మండల మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మి నరసయ్య ఆధ్వర్యంలో సోమవారంనాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి సమక్షంలో వైకాపా నాయకులు ఆనంద మరియు తిరుపాల్ వారి అనుచరులు వైకాపా పార్టీని వీడి దాదాపు 200 కుటుంబాల వరకు తెదేపా పార్టీలోకి చేరారు.వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూగత సార్వత్రిక ఎన్నికల్లో కోనాపురం గ్రామంలో 300 పైబడి ఓట్లు మైనస్ వచ్చిందని దానిని పూడ్చాలంటే రాబోయే ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో గెలవాలంటే రాబోయే సార్వతిక ఎన్నికలలో నారా లోకేష్ ను ముఖ్యమంత్రి చేయాలంటే అందరినీ కలుపుకొని వైకాపా పార్టీకి రాబోయే ఎలక్షన్లలో అభ్యర్థి లేని పద్ధతిగా ఎదుర్కొంటాం అని, కోనాపురం గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ను చేసి కోనాపురం గ్రామం అభివృద్ధి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని తెలిపారు. ఇలాగే కోనాపురం గ్రామమే కాకుండా నందలూరు మండలాన్ని ఒక తెలుగుదేశం పార్టీ కంచుకోటగా నిర్మిస్తామని రాబోయే ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గంలో ఏ అభ్యర్థికి టికెట్ ఇచ్చినా అతను



గెలపొందాలంటే ఒక నందలూరు మండలంలో 8 వేల నుండి 10 వేల వరకు మెజార్టీని వచ్చే రీతిలో ఇప్పటి నుంచే పునాదులు వేస్తున్నామని తెలిపారు. వైకాపా నుండి వచ్చిన నాయకులు మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మి నరసయ్య టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య తెర వెనక ఉండి మద్దతు ఇస్తూ ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. బావజలం ఉన్న అందరిని కలుపుకొని రాబోయే రోజుల్లో విజయడంక మోగించి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి 20 సంవత్సరాల వరకు నందలూరు మండలంలో వైకాపాను భూపాతాలానికి అనగతొక్కదానికి తెదేపా పార్టీ పునాదులు బలంగా వేస్తున్నామని తెలిపారు. మాకు ఏకైక నాయకుడు నారా లోకేష్ బాబు అని మేము రాజకీయాల్లో కొనసాగే అంతవరకు నారా లోకేష్ తోనే పని చేస్తామని ఆయన సారథ్యంలో కొనసాగుతామని, ఇది పత్రికా ముఖంగా మీడియా పరంగా వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఆయన పూజించే శివుడు సాక్షిగా మాట ఇస్తున్నానని తెలిపారు. పదవులు కోసమో నా స్వార్థం కోసం నేను ఎప్పుడు రాజకీయాలు చేయలేదని, రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని, రాజంపేట ప్రజలందరూ తెదేపా పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్,మదన్ మోహన పురం సర్పంచ్ చుక్కాయానాది, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య,ఆనంద బుజ్జయ్య, తిరుపాలు, పెంచలయ్య, ఇజ్రాయిల్, నార్ల పెంచలయ్య, రాజ్ కుమార్,భాస్కర్,ఠాగూర్ నరసింహులు,రాము,చిన్నయ్య, చిన్న సుబ్బయ్య,జానయ్య,అశోక్, నీటి సంఘం అధ్యక్షులు కొండయ్య,ఆడుపూరు బాబు రాజు,టంగుటూరు గుజ్జుల ఈశ్వరయ్య, సుబ్బారెడ్డి,శ్రీనివాసుల రెడ్డి,చిన్న ఎల్లయ్య,పెద్ద ఎల్లయ్య,కోనాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు కరపత్రం విడుదల



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):"ఏఐ-డ్రివన్ కెమిస్ట్రీ: ఇన్నోవేషన్స్ ఇన్ నెక్స్ట్-జెనరేషన్ స్మార్ట్ మెటీరియల్స్, ఫార్మాస్యూటికల్స్, అండ్ హెల్త్‌కేర్ -2025)" అనే మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బ్రోషర్ ఈ రోజు బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విడుదలైంది.ఈ కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, "కృత్రిమ మేధస్సు (ఏఐ ) పరిశోధన రంగాన్ని మారుస్తోంది. ఈ సదస్సు, కొత్త ప్రయోగాలకు మద్దతుగా నిలిచి పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపై తమ ఆలోచనలు పంచుకునే అవకాశం కల్పిస్తుంది." అని పేర్కొన్నారు.సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వర రావు మాట్లాడుతూ, "శాస్త్రీయ పురోగతి అనేది కలిసి పనిచేయడం, జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ ఎల్లప్పుడూ పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతునిచ్చే సంస్థగా ఉంటుందని చెప్పారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. నజీర్ షేక్ మాట్లాడుతూ, "స్మార్ట్ మెటీరియల్స్ మరియు ఔషధ పరిశోధనలో ఏఐ విప్లవాత్మక మార్పులను తెచ్చింది. విద్యార్థులు, పరిశోధకులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి." అని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్-2 పరెపల్లి చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి కూడా పాల్గొన్నారు.ఈ సదస్సుకు కన్వీనర్ గా రసాయనశాస్త్ర విభాగాధిపతి డా. చెన్నంశెట్టి సుబ్రహ్మణ్యం, సహ-కన్వీనర్ డా. వి. మాధవరావు, మరియు నిర్వహణ కార్యదర్శి గా డా. కె. ప్రసాదరావు వ్యవహరిస్తున్నారు. రసాయనశాస్త్ర విభాగంలోని అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సదస్సు అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రాముఖ్యతను కలిగి ఉందని, అందరూ దీనిలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## పులుమామిడి గ్రామంలో పశువుల కొట్టం కాళి బూడిద ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: (జనం రిపోర్టర్ ):సోమవారం ఉదయం పశువుల కోటం కాలిపోవడంతో పాటు వ్యవసాయ పనిముట్లు కూడా కాలిపోయిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలపరిధిలో పులుమామిడి గ్రామంలో చోటుచేసుకుంది. అని గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని ఫుల్ మామిడి గ్రామానికి చెందిన అదాల వెంకటయ్య పశువుల కోటం సోమవారం ఉదయం కాలిపోవడంతో పాటు వ్యవసాయ సామాగ్రి కూడా కుటుంబంలో ఉండటంవల్ల పూర్తిగా అగ్నికి దగ్ధమైందని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఈ కొటానికి నిప్పు అంటించడం ద్వారా ఈ సంఘటన చోటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అగ్నిలో కాలిపోయిన వ్యవసాయ సామాగ్రి సుమారుగా లక్ష రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ప్రమాదవశత్తులో పశువులు లేకపోవటంతో పశువులను కాపాడుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పశువులు ఉన్నట్లయితే తీరని లోటు ఆ రైతుకు ఏర్పడేది అన్నారు. అగ్ని మంటలతో చెలరేగిన పశువులకోటని ఫైర్ సిబ్బంది చల్లార్చడం జరిగింది.

## 'బెస్ట్ ఔట్ ఆఫ్ వెస్ట్' అంశం పై సుప్రజ్ఞ అనే ఈవెంట్ ప్రతిభ కనబరిచిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ కళాశాలలో జరిగిన ' సుప్రజ్ఞ' అనే ఈవెంట్లో నిర్వహించిన 'బెస్ట్ ఔట్ ఆఫ్ వెస్ట్' అనే అంశం పై మన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నుండి సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొనగా వారి సృజనాత్మకత మోడల్ ప్రజెంటేషన్ను మెచ్చి ఆ కళాశాల మేనేజ్మెంట్ మరియు ప్రిన్సిపాల్ ఆఫ్ సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ మన విద్యార్థులకు మొదటి మరియు ద్వితీయ బహుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు , సెక్రెటరీ మానం నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. షేక్ నజీర్, విభాగధిపతి డా. టి చంద్రశేఖర్, డీన్ సిహెచ్. నాగ సతీష్, అభినందించారు. ఈ సందర్భంగా స్టాఫ్ కో-ఆర్డినేటర్స్ కె. జయసుందర్, ప్రశాంత్ బాబు మరియు ప్రశాంత్ బాబు ,బి.రవి ని ప్రత్యేకంగా అభినందించారు

## కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలి....
### జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 24. పద్దెనిమిది నుండి అరవై సంవత్సరాల లోపు ఉన్న పేద మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేలా ప్రోత్సహించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లోని మహిళా స్వశక్తి భవన్ లో సోమవారం నిర్వహించిన రామగుండం పట్టణ మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్వశక్తి మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు స్త్రీ నిధి . ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సబ్సిడీ రుణాలు పొందేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా స్వశక్తి పథకం ద్వారా ఎక్కువ మంది స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ లక్ష్య%శీ% పెంచిన నేపథ్యంలో అర్హత ఉన్న స్వశక్తి మహిళలు రుణం పొంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్వశక్తి సంఘాల్లో , వార్డు సమాఖ్యల్లో నిర్ణీత కాల వ్యవధిలో నాయకత్వ మార్పిడి జరగాలని అన్నారు. బ్యాంకర్ల సహకారంతో వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి రుణాల పంపిణీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. రామగుండం నగరం మెరుగైన ర్యాంక్ సాధించడానికి స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందన పై ప్రజలకు అవగాహన కల్పించి, ఎక్కువ మంది నమోదు చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ , స్త్రీ నిధి మేనేజర్ రాజారావు , మెప్మా టి ఎం సి మౌనిక , రామగుండం పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లతా మోహన్ , కమ్యూనిటి ఆర్గానైజర్లు ఊర్మిళ , వార్డు సమాఖ్య ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి....
### విద్యాధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణం...
### ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం...




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 24. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యాధికారులను ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ పాఠశాల ముసుగులో రంగురంగుల కరపత్రాలతో, ఫీజులో రాయితీ కల్పిస్తామని, ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా మాయ మాటలు చెప్పి, పాఠశాలలో చేరిన తర్వాత మొత్తం ఫీజును ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్నారని ,ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్స్ కి టార్గెట్స్ ఇచ్చి తప్పనిసరి ముందస్తు అడ్మిషన్స్ చేయాలని, లేకపోతే జీతం కట్ చేస్తామని, ఉద్యోగం నుండి తీసేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మోసపూరితమైన మాటలకు, ప్రలోభాలకు లొంగకుండా పాఠశాలలకు అనుమతులు ఉన్నాయా...! లేవా...! అని తెలుసుకొని పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యాధికారులు కార్పొరేట్ పాఠశాలలు ఇచ్చే ముడుపులకు ఆశపడి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు. విద్యా ప్రమాణాలను కాపాడే విద్యాధికారులే పక్కదారి పడుతున్నారని, విద్యాధికారులకు వినతులు,విజ్ఞప్తులు, ఫోన్ చేసిన కూడా పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. విద్యాధికారుల అండదండలతోనే కార్పొరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించని, ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై ,స్పందించని విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని ఆయన కోరారు. ఇప్పటికైనా ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేని ఎడల కార్యాలయాలను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, గాజుల వినయ్,గంద్రేటి శివ,పూదరి సాయి చరణ్, అనవేణి శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థి నోరి దత్తాత్రేయను గెలిపించండి



రాజవొమ్మంగి(జనం రిపోర్టర్ ): ఆంధ్రప్రదేశ్ పలు ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్,బోధన,బోధనేతర ప్రభుత్వ రంగంలో నిధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయుటకు,ప్రభుత్వ ఉద్యోగాలకు ఎపిపిఎస్ పబ్లిక్ సర్వీస్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు,రిటైర్మెంట్ అయ్యే వారికి ఆరు నెలల ముందుగా ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు చెల్లింపులకు కృషి చేస్తానని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి నోరి దత్తాత్రేయ అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ వరుస క్రమంలో 13 సీరియల్ నెంబర్ లో మెదటి ప్రాధాన్యత ఓటు 1లో వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా కార్మిక నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు చట్టసభల్లో ప్రజా కార్మిక ఉద్యోగ సమస్యల పట్ల గొంతు వినిపించే నాయకులకు మొదటి ఓటు ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. చట్టసభలలో ఉపాధ్యాయుల,పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామన్నారు గురుకుల పాఠశాల,కళాశాలల్లో పని చేస్తున్న కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు చట్టసభలో పంపిస్తే సమస్యలపై శాసనమండలిలో లేవనెత్తి పరిష్కరించే విధంగా కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు.

## మండలంలో శైవక్షేత్రాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ఘనమైన ఏర్పాట్లు



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి,వాతంగి,కుంతీదేవి వాక, లబ్బర్తి,కిర్రాబు,రాజవొమ్మంగి శివాలయం కొండ,సాయి బాబా ఆలయం వద్ద శివాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శివాలయం తదితర ప్రాంతాల్లో ఉన్న శైవక్షేత్రాలు ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు ఘనంగా సాగుతున్నాయి ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కొలువై ఉన్న స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు జడ్డంగి గ్రామంలో మహాశివరాత్రి విశిష్టతలో భాగంగా నాలుగు రోజులు తిరునాళ్ళు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఉత్సవ సమయంలో అన్నసమారాధన కార్యక్రమాలు ఏర్పాటు, అలాగే కళ్ళు మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణ,రాత్రి సమయంలో సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలు,రంగులరాట్నం ఏర్పాటు, భక్తులు సౌకర్యార్థం స్నాన ఘట్టాలు,వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు జడ్డంగి ఉత్సవాలు సమయం ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు తదితర అంశాలపై మండల ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు ఉత్సవ కమిటీ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు ప్రశాంతంగా ఉత్సవాలు జరగాలని వారికి తెలిపారు ఈకార్యక్రమంలో జడ్డంగి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లోకి భారీ చేరికలు.



కుక్కునూరు :ఫిబ్రవరి 24కుక్కునూరు(జనం రిపోర్టర్ ):కుక్కునూరు మండల పరిధిలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ముంపు గ్రామాలను కుక్కునూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జి రాజు అధ్యక్షతన పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ బండి భాస్కరరావు సందర్శించారు. మండల పరిధిలోని బెస్త గూడెం, ముత్యాలంపాడు, వెంకటాపురంగ్రామాలను సందర్శించి నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపవరం పంచాయతీ పరిధిలోని బోనగిరి తోగూ వలస గిరిజన గ్రామాన్ని ఆయన సందర్శించారు. బోనగిరి తోగూలో వలస గిరిజనులు 24 సంవత్సరాల క్రితమే ఒరిస్సా,ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి వలస వచ్చి పోడు కొట్టుకొని జీవిస్తున్నామని, అప్పటినుండి రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఓటు గుర్తింపు కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని, గత 24 సంవత్సరాలుగా నాలుగు సార్లు ఓటు హక్కు వినియోగించుకున్నామని, ఎన్నికల సమయంలో నాయకులు మాత్రం వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తామని ఆశ చూపి,మా ఓట్లను పొందుతున్నారని, ఎన్నికల అయిపోయిన తర్వాత సమస్యల పరిష్కరించాలని స్థానిక నాయకులను అడిగితే ఇదిగో చేస్తాం, అదిగో చూస్తామని కాలయాపన చేస్తూ వస్తున్నారే తప్ప తమ సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని,అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న మాకు కరెంటు సౌకర్యం లేక 24 ఏండ్లుగా చీకట్లోనే కాలం వెల్లతీస్తున్నామని, రాత్రుల్లు విష సర్పాలు ఇండ్లలోకి వస్తున్నాయి పిల్లలనుంచి వృద్ధులతో చీకట్లోనే భయంతో కాలం గడుపుతున్నా మని,మా గ్రామానికి రోడ్డు మార్గం లేకపోవడంతో ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే బోనగిరి ప్రధాన రహదారి వరకు డోలిపై పడుకో పెట్టుకొని తీసుకువెళ్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో మీ గ్రామానికి రోడ్ లేపిస్తాం, కరెంట్ ఇప్పిస్తాం అని హామీ ఇచ్చిన నాయకులు ఎన్నికల అయిపోయిన తర్వాత తమ వైపు కన్నెత్తి చూడట్లేదని పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బండి భాస్కరరావు దృష్టికి తీసుకెళ్లడంతో బాధిత గిరిజనులు తీసుకెళ్లడంతో ఆయన మాట్లాడుతూ వలస గిరిజనుల ఓట్లు దండుకుని వారి బాగోగులు చూడకపోవడం దురదృష్టకరమని, కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం కల్పించకపోవడం ఏంటని, గిరిజనుల ఓట్లతో ప్రభుత్వాలను ఏర్పాటు చేయొచ్చు కానీ, వారి సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం అన్యాయం అన్నారు. గత 24 ఏళ్లుగా చీకట్లోనే అటవీ ప్రాంతంలో గిరిజనులు ఉంటున్న ఐటీడీఏ తరపునైనా సోలార్ తో గిరిజనులకు కరెంట్ ఇవ్వొచ్చని, గిరిజనుల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు మరిచిన అధికారులైన గ్రామాల్లో వలస గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలన్నారు. గిరిజన సమస్యలు పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని,కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. అనంతరం బెస్త గూడెం, ముత్యాలం పాడు, బోనగిరి తోగూ, వెంకటాపురం గ్రామాలకు చెందిన 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ బండి భాస్కరరావు సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వడ్డే. రఘుబాబు, ట్రెజరర్ మడకం. వీరయ్య, బీసీ సెల్ అనుగోజు. శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ బాణాల. వీరచారి, ఎస్సీ సెల్ గాడిద. మధు, సభ్యులు మారపాక. రాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వికారాబాద్ పట్టణంలో ధర్మ విద్యాలయం పాఠశాల 2008-2009 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం నాడు వికారాబాద్ టౌన్ లో కెనరా బ్యాంక్ వెనుక ముద్దమల్లప్ప బ్యాంకిట్ హాల్లో పూర్వ విద్యార్థులు గురువుల మధ్యల పూర్వ విద్యార్థులు సమ్మేలని ఘనంగా జరుపుకున్నారు. ధర్మ విద్యాలయం పాఠశాలను 1947 సంవత్సరం లో ముద్ద సుధాకర్ స్థాపించబడినారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఆనాడు చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం గర్వకారణం ఉందన్నారు విద్యార్థులు. 16 సంవత్సరం తర్వాత



తమను తాము గుర్తుంచుకొని సత్కరించుకోవడం ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు. ధర్మవిద్యాలయం పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను ఆనాటి మధుర స్మృతులను మరొకసారి జ్ఞాపకం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను వారి మధ్యలో ఆనంద ఉత్సవంగా గడిపారు. 2008-2009 బ్యాచ్ మొదటి వాళ్ళు గెట్ టుగెదర్ పార్టీ చేయడం చాలా సంతోషంగా ఉంది పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరుకొని ఒకరినొకరు గురువులను సన్మానించి ఆనందంగా గడిపారు. మా విద్యార్థులకు బోధించిన పాఠాలు ఇప్పటికింకా గుర్తు వస్తున్నాయి. విద్యార్థులను మా పిల్లలుగా భావించి వారికి మంచి బోధన అందించడం జరిగింది. మా పిల్లలు మంచి ఉన్నంత స్థాయి లో ఉన్నందుకు మాకు ఎంతో గౌరవంగా ఉంది అని గురువులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంబశివ శర్మ, విజయలక్ష్మి, కామర సుల్తానా, పద్మజ, రోజా, శశాజది బేగం, గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ముమ్మర ప్రచారం




వేలేరుపాడు:ఫిబ్రవరి :24(జనం రిపోర్టర్ ):ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారిని ఒకటో నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు మండలంలోని వేలేరుపాడు టౌన్, రేపాకగొమ్ము గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోలేదని, జాబ్ క్యాలెండరు పేరు మాత్రం చెప్పి జీవితాలతో ఆటలాడుకునేదని,విద్యా వ్యవస్థలను సర్వం నాశనం చేసిందని, ఇప్పటికైనా ప్రజలు మేల్కొని కూటమి నాయకులను మాత్రమే గెలిపించాలని, అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథం లో నడుస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సావిలి సుభాష్ చంద్రబోస్, కోటిపల్లి ముత్యాలరావు, కట్టం రాంబాబు, చందా కనకారావు,గోపు పెంటారావు, పుల్లారావు,సరిహద్దు వీర్రాజు,కురిమెళ్ల కృష్ణ, ఏండి సలీమ్, కేదాసీ రవీంద్ర,బీజేపి మండల ప్రధాన కార్యదర్శి సారే బాబ్జీ తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ షాక్ తో నలుగురు మృతి



పెదకాకాని((జనం రిపోర్టర్ ):ఈరోజు(24.02.2025) పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదకాకాని గ్రామంలోని శ్రీ కాళీ వనాశ్రమ గోశాల వద్ద ప్రమాదం జరిగిన సంపులను స్వయంగా వెళ్లి పరిశీలించి, విచారం వ్యక్తం చేసిన గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపిఎస్ గారు,.?? శ్రీ ఎస్పీ గారు మాట్లాడుతూ...ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర ఘటన.ప్రమాదం జరిగిన గోశాలలో 70 ఆవులున్నాయని,ప్రతి ఆవుల యొక్క మూత్రం, పేడను, వ్యర్థాలను సంపులో డంప్ చేసి నిలువ వుంచుతారని, దానిని కార్మికులు తొలగిస్తారని తెలిసింది. ఈ రోజు కూడా అదేవిధంగా కార్మికులు సంపు



నుంచి వృధాను మోటార్ సహాయంతో తొలగిస్తున్న సమయంలో మోటారు వైరు ఆ సంపులోని నీటిలో పడటం వలన విద్యుత్ షాక్ కు గురై నలుగురు చనిపోయారని తెలిసింది. మొదట ఒకరికి విద్యుత్ షాక్ తగలగా, అతన్ని కాపాడే క్రమంలో మరొకరు, తరువాత ఇంకొకరు అలా వరుసగా ఒకరి తరువాత మరొకరు వెళ్ళడంతోనే నలుగురు చనిపోవడం





జరిగింది. నలుగురి మృతదేహాలను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. తదుపరి దర్యాప్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది. గృహాలు మరియు పని ప్రదేశాల్లో సరైన భద్రతా ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని శ్రీ ఎస్పీ గారు తెలిపారు.

## రాజకీయ పార్టీని ప్రకటించనున్న 'విద్యార్థి బృందం'



ఢాకా : బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చివేతలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి బృందం నూతన రాజకీయ పార్టీని ప్రకటించనుంది. మరో రెండురోజుల్లో రాజకీయపార్టీ పేరు ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు సోమవారం తెలిపాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా స్టూడెంట్స్ ఎగైనెస్ట్ డిస్క్రిమినేషన్ (ఎస్ఎడి) అధ్యక్షుడు నహిద్ ఇస్లాం నేతృత్వంలో ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా తిరుగుబాటుగా మారింది. ఆందోళనలతో దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటనల్లో వెయ్యిమందికి పైగా మరణించారు. దీంతో షేక్ హసీనా గతేడాది ఆగస్టులో భారత్‌కు పారిపోయారు. అనంతరం నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొలువుతీరిన సంగతి తెలిసిందే. నహిద్ ఇస్లాం ఈ ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్నారు. కొత్తగా ఏర్పడనున్న రాజకీయ పార్టీకి కన్వీనర్‌గా నహిద్ ఇస్లాం బాధ్యతలు చేపట్టనున్నట్లు పేరు వెల్లడించేందుకు ఇష్టపడని వర్గాలు తెలిపాయి. నూతన పార్టీకి నాయకత్వం వహించడంపై దృష్టిసారించేందుకు నహిద్ ఇస్లాం తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు పదవికి సైతం రాజీనామా చేయనున్నారని పేర్కొన్నాయి. యువకుల నేతృత్వంలోని పార్టీ దేశ రాజకీయాల్లో గణనీయమార్పులు తీసుకురాగలదని పలువురు రాజకీయ విశ్లేషకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది చివరినాటికి బంగ్లాదేశ్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ఇటీవల ముహమ్మద్ యూనస్ ప్రకటించారు. అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు ఆసక్తి లేదని ప్రకటించారు.

## ఊబకాయంపై పోరాటం
## మోహన్‌లాల్, శ్రేయా ఘోషల్‌ను మోడీ నామినేట్



న్యూఢిల్లీ : దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుందని.. దీనిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే.. వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పది మంది ప్రముఖులను నామినేట్ చేశారు. వారిలో ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, గాయకురాలు శ్రేయోఘోషల్ కూడా ఉన్నారు. ఆదివారం జరిగిన మన్‌కీబాత్ 119వ ఎపిసోడ్ కార్యక్రమంలో మోడీ ఊబకాయ సమస్య గురించి ప్రస్తావించారు. 'గత కొన్నేళ్లుగా దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుంది. ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరిగిపోతోంది. ఈ సమస్యను అధిగమించాలంటే తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. గత కొన్నేళ్లుగా ఊబకాయం కేసులు రెట్టింపయ్యాయి. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఎనిమిది మందిలో ఒక్కరైనా ఊబకాయ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతినెలా పదిశాతం వంట నూనె వినియోగాన్ని తగ్గించాలి. ఈ చిన్న మార్పు ప్రజారోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది. మీ ఆహారపు అలవాట్లు మిమ్మల్ని ఫిట్‌గా ఉంచుతాయి. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు.. ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించేందుకు క్యాంపెయిన్ నిర్వహించాలి' అని ఆయన అన్నారు. కాగా, ఈ క్యాంపెయిన్‌కు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా, జమ్ము కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా, యువ షూటర్ మను బాకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, ప్రముఖ నటులు దినేశ్‌లాల్ యాదవ్, ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, మాధవన్, గాయకురాలు శ్రేయా ఘోషల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, రాజ్యసభ ఎంపి సుధామూర్తి అను ప్రధాని మోడీ నామినేట్ చేశారు. ఈ మేరకు వీరి పేర్లను మోడీ ఎక్స్ పోస్టులో వెల్లడించారు.ు

## " ఫిక్స్ అయిపోండి..
## ఈ ఐదేళ్లూ వైసిపికి ప్రతిపక్ష హోదా రాదు "




అమరావతి : " ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైసిపికి ప్రతిపక్ష హోదా రాదు " అని ఎపి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా అడిగితే ఇచ్చేది కాదని, ప్రజలు ఇస్తేనే వస్తుందని చెప్పారు. అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఇస్తారన్నారు. ఈ విషయంలో వైసిపి సభ్యులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. వైసిపి సభ్యులు ప్రతిపక్ష హోదా కోరుతున్నారనీ, సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పారు. తమ కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హోదా దక్కేది అని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదని అన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రావాలని, సమస్యలు, ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయాలని సూచించారు. సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారని అన్నారు. వైసిపి సభ్యులు హుందాగా ప్రవర్తించాలని, సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. " ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైసిపికి ప్రతిపక్ష హోదా రాదు. " అని పవన్ స్పష్టం చేశారు. వాళ్లని అవమానపరచాలనో.. తగ్గించాలనో కాదు. ఆ హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయని అన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని వైసిపి సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ఓట్ల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు జర్మనీ వెళ్లిపోవాలని అని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు.

## లింగమూర్తి మరణంతో మేడిగడ్డ కేసులో ట్విస్ట్..
### కేసీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్

హైదరాబాద్: మేడిగడ్డ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు వేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు.. తీర్పు రిజర్వు చేసింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. తీర్పును తర్వాత వెల్లడిస్తామని తెలిపింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఇవాళ (ఫిబ్రవరి24) హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా.. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కేసీఆర్, హరీష్ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే.. కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్ ను ఇంప్లీడ్ చేస్తే.. పిటిషన్ మెయింటేనబుల్ అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. కాబట్టి, మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని బెంచ్‌కు విజ్ఞప్తి చేశారు. అయితే.. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం ఉండబోదని కేసీఆర్ అడ్వకేట్ వాదించారు. లీగల్ హైర్ ను ఇంప్లీడ్ చేయడం సమన్స్ కేసుకు మాత్రమే వర్తిస్తుందని కోర్టుకు నివేదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

# భూగోళంపై భానుడి భగభగలు.!

### 2024లో గ్లోబల్ వార్మింగ్ హెచ్చరికలు జారీ
### 1.5 డిగ్రీలు అధికంగా సగటు భూ ఉపరితల ఉష్ణోగ్రతలు నమోదు
### చరిత్రలో తొలిసారి అని ప్రకటించిన 'సీ3ఎస్'
### గ్లోబల్ వార్మింగ్‌కు సమీపిస్తున్నామని హెచ్చరిక
### ఈ ఏడాది కూడా ఎండ ప్రచండమే..
### కర్బన ఉద్గారాలే ప్రధాన కారణమని స్పష్టీకరణ



విశాఖపట్నం:భానుడిప్రకోపానికిభూగోళం భగభగమండుతోంది. పెరుగుతున్న కాలుష్యం మానువాళిని ముప్పు ముంగిటకు నెట్టేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో వేసవి కాలం మొదలైంది. ఈ ఏడాది కూడా భానుడి భగభగలు తప్పవని ప్రపంచ ఉష్ణోగ్రతల డేటా ప్రొవైడర్ కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ (సీ3ఎస్) వెల్లడించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. భూతాపం భారీగా పెరిగిందని ప్రకటించింది. అదేవిధంగా 2050 నాటికి ప్రీ ఇండస్ట్రియల్ లెవల్ ఉష్ణోగ్రతలు 2 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇప్పటికైనా మేలుకొని కర్బన ఉద్గారాల నియంత్రణకు ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా అడుగులు వెయ్యకపోతే ఉష్ణతాపాన్ని తట్టు కోవడం కష్టమని సీ3ఎస్ హెచ్చరించింది. 1850 నుంచి ఉష్ణోగ్రతల గణాంకాలు తీసుకుంటే... 2024ను అతి దుర్భరమైన (గ్లోబల్ వార్మింగ్) సంవత్సరంగా ప్రకటించింది.

### సముద్రాలు సైతం వేడెక్కుతున్నాయ్!

కేవలం భూతాపమే కాదు... సముద్రాలు సైతం వేడెక్కుతున్నాయని సీ3ఎస్ హెచ్చరించింది. అంటార్కిటికా, ఆస్ట్రేలియా మినహా అన్ని ఖండాంతర ప్రాంతాలు, సముద్రంలోని గణనీయమైన భాగాలు, ముఖ్యంగా ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రం, పశ్చిమ పసిఫిక్ మహాసముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు కూడా 2024లో రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. 2024లో ధ్రువ సముద్రంపై వార్షిక సగటు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత(ఎస్ఎస్‌టీ) రికార్డు స్థాయిలో 20.87 డిగ్రీలకు చేరుకుంది. ఇది 1991-2020 సగటు కంటే 0.51 డిగ్రీలు ఎక్కువగా ఉండటం గమనార్హం.

### 2025 మరో వేడి సంవత్సరం కాబోతోందా.?

ఈ ఏడాది కూడా 2024 మాదిరిగానే భానుడి భగభగలతో మండిపోయే సూచనలు ఆదిలోనే స్పష్టంగా కనిపించాయని సీ3ఎస్ వెల్లడించింది. జనవరి నెలాఖరు నుంచే వేసవిని తలపించేలా పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2 నుంచి 4 డిగ్రీలు గరిష్టంగా నమోదవుతుండటమే ఇందుకు సంకేతమని వెల్లడించింది. గత ఏడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సాధారణం కంటే 0.37 డిగ్రీలు పెరగగా.. ఈ ఏడాది జనవరిలోనే సగటు ఉష్ణోగ్రత 0.94 డిగ్రీలు పెరగడం అసాధారణ హెచ్చరికగా పరిశోధకులు భావిస్తున్నారు. 2015%-u%24 మధ్య కాలంలో సాధారణం కంటే 0.3 డిగ్రీలు ఉష్ణోగ్రుతలు పెరిగి అత్యంత వేడి దశాబ్దంగా నమోదైందని.. ఉష్ణోగ్రత సగటు ఒక్కో డిగ్రీ పెరిగే కొద్దీ.. వడదెబ్బ మరణాల సంఖ్య 5 శాతం పెరిగే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

### సీ3ఎస్ ఏం చెప్పిందంటే..

' 1850 నుంచి భూ ఉపరితల ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు పొందింది.' సీ3ఎస్ పరిశోధనల ప్రకారం ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 15.10 డిగ్రీల సెల్సియస్.' 1991-2020 మధ్య సగటు 0.72 డిగ్రీల సెల్సియస్ కాగా, అది 2024లో 1.5 డిగ్రీలు అధికంగా నమోదైంది. ' గత 10 సంవత్సరాల ఉష్ణోగ్రతలను పరిగణనలోకి తీసుకుంటే 2024 అత్యంత గరిష్ట ఉష్ణోగ్రతల సంవత్సరం.' 2024 జూలై 24న రోజువారీ ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 17.16 డిగ్రీలు నమోదైంది. ఇదే ఇప్పటి వరకు చరిత్రలో అత్యంత ఉష్ణతాపం రోజుగా సీ3ఎస్ ప్రకటించింది.'2024లో వాతావరణంలో నీటి ఆవిరి మొత్తం కూడా రికార్డు స్థాయికి చేరుకుంది. 1991%-%2020 సగటు కంటే దాదాపు 5శాతం ఎక్కువగా వ్యాపించింది.

### ఎందుకిలా జరుగుతోంది?


శీతోష్ణస్థితి మార్పులు భయపెడుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి ప్రపంచవ్యాప్త ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తోంది. దీనికి కారణం మానవ తప్పిదాలేనన్నది స్పష్టమవుతోంది. పెరుగుతున్న కాలుష్యం కారణంగా వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్... మొదలైన వాయువుల కారణంగా గ్లోబల్ వార్మింగ్ ప్రమాదంముంచుకొస్తోంది. గత ఏడాది భూమి వేడెక్కడానికి కారణమైన సీవో2 వంటి వాయు ఉద్గారాలు ఇప్పటికీ వాతావరణంలో రికార్డు స్థాయిలోనే ఉన్నాయని సీ3ఎస్ వెల్లడించింది. కర్బన ఉద్గారాలు అధికంగా విడుదల చేస్తున్న దేశాల జాబితాలో 29.18 శాతంతో చైనా అగ్రస్థానంలో ఉండగా.. అమెరికా (14.02 శాతం), భారత్ (7.09శాతం), రష్యా (4.65శాతం) ఆ తర్వాత స్థానాల్లో నిలిచాయి. వాతావరణంలోని గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రతలే మన వాతావరణాన్ని ప్రభావితం చేసే అతిపెద్ద అంశమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### భవిష్యత్తు వాతావరణం మనచేతుల్లోనే ఉంది

భూ ఉపరితల ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో వేడెక్కుడం చూస్తే వాతావరణం.. మానువాళికి తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లే. వాతావరణ మార్పుల కారణంగా సంభవించే వేడిగాలులు, సముద్ర మట్టాల పెరుగుదల, వన్యప్రాణులు అంతరించిపోవడం వంటి ప్రమాదాలు చాలా తీవ్రమయ్యే రోజులు ముందున్నాయి. మనం ఇప్పుడు దానికి అత్యంత చేరువలో ఉన్నాం. గాల్లో సీవో2, మీథేన్, సల్ఫర్ మోనాక్సైడ్ వాతావరణ సాంద్రతలు పెరుగుతూనే ఉన్నాయి. ఒక పాయింట్ సీవో2 దాదాపు 100 ఏళ్ల వరకు గాల్లో ఉంటుంది. మీథేన్ 400 ఏళ్లు ఉంటుంది. కాబట్టి.. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత అందరిది. 2024లో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన తుఫానులు, వరదలతోపాటు వడగాడ్పులు, కరువు, కార్చిచ్చు ఘటనలు సంభవించాయి. భూతాపం పెరిగే కొద్దీ ఈ తరహా ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉంటాయి. కాబట్టి కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించగలిగితే భూమి వేడెక్కడాన్ని తగ్గించగలం. ఇదే మన ముందున్న అతి పెద్ద సవాల్. చెట్ల కంటే.. సముద్రాలే అసలైన వాతావరణ పరిరక్షకులు. అందులో ఉండే మొక్కలు ఆక్సిజున్‌ని ఎక్కువగా అందిస్తున్నాయి. అందుకే సముద్రాలను సంరక్షించుకోవాలి.

# 'ఆరోగ్య భారతం' అత్యావశ్యకం

### 'మన్ కీ బాత్'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టీకరణ
### దేశంలో స్థూలకాయుల సంఖ్య పెరిగిపోతుండడం ఆందోళనకరం
### ఒబేసిటీపై మనమంతా యుద్ధం చేయాల్సిందే
### వంటనూనెల వినియోగాన్ని కనీసం 10 శాతం తగ్గించుకోవాలి
### పది మందికి సవాలు విసురుతున్నా.. ఆ పది మందిలో ఒక్కొక్కరు మరో పది మందికి సవాలు విసరాలి
### వచ్చే నెల 8న నా సోషల్ మీడియా ఖాతాలను మహిళలకే అప్పగిస్తా
### వారు తమ విజయాలను అందులో పంచుకోవచ్చు



న్యూఢిల్లీ: దేశంలో స్థూలకాయుల సంఖ్య నానాటికీ పెరిగిపోతుండడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. ఒబేసిటీ నేడు అతిపెద్ద సమస్యగా మారిందని అన్నారు. దేశంలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు స్థూలకాయంతో బాధపడుతున్నట్లు పరిశోధనల్లో తేలిందని గుర్తుచేశారు. ఇండియాలో గత కొన్నేళ్లలో స్థూలకాయుల సంఖ్య రెండు రెట్లు పెరిగిందని చెప్పారు. ప్రధానంగా చిన్నారుల్లో స్థూలకాయ సమస్య విపరీతంగా పెరగడం నిజంగా ఆందోళనకరమేనని తెలిపారు. ఇండియా చక్కటి ఆరోగ్యకరమైన, దృఢమైన దేశంగా మారడం అత్యావశ్యకం అని ఉద్ఘాటించారు. ఆరోగ్య భారతం కోసం స్థూలకాయ సమస్యపై పోరాటం చేయాలని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ వంటనూనెల వినియోగాన్ని కనీసం 10 శాతం తగ్గించుకోవాలని సూచించారు. ఈ సూచన పాటించాలంటూ 10 మందికి తాను సవాల్ విసురుతున్నానని, ఆ 10 మందిలో ఒక్కొక్కరు మరో 10 మందికి ఇదే సవాల్ విసరాలని స్పష్టంచేశారు. ఈ శృంఖలాన్ని కొనసాగించాలని, అంతిమంగా ప్రజలంతా వంటనూనెల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని, తద్వారా ఆరోగ్యానికి ఎనలేని మేలు జరుగుతుందని పిలుపునిచ్చారు. ఒలింపిక్ గోల్డ్ మెడల్ విజేత నీరజ్ చోప్రా సహా పలువురు ప్రముఖులు ఆడియో సందేశాన్ని ప్రధానమంత్రి ఈ సందర్భంగా వినిపించారు. స్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి వారు ఇచ్చిన సలహాలు, సూచనలు ఇందులో ఉన్నాయి. ప్రధాని మోదీ ఆదివారం 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతరిక్షం నుంచి క్రీడల దాకా పలు అంశాలను ప్రస్తావించారు. ఆయన ఏం మాట్లాడారంటే...

మహిళల స్ఫూర్తిని గౌరవించుకోవాలి

"వేర్వేరు రంగాల్లో మన మహిళలు ఎన్నో విజయాలు సాధించారు. వారిచ్చిన స్ఫూర్తిని మనం గౌరవించుకోవాలి. వచ్చే నెలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోబోతున్నాం. ఈ సందర్భంగా భారతదేశ నారీశక్తికి నా సెల్యూట్. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వచ్చే నెల 8వ తేదీన నా సోషల్ మీడియా ఖాతాలను మహిళా విజేతలకే అప్పగిస్తా. వారు తమ కార్యాచరణ, ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలు, అనుభవాలను అందులో పంచుకోవచ్చు. ప్రజలకు సందేశం ఇవ్వొచ్చు. ఇందులో మీరు పాల్గొనాలంటే నమో యాప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోండి. నేడు ఎన్నో కీలక రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండడం సంతోషంగా ఉంది. 'ఒక్కరోజు సైంటిస్టు'గా మారడానికి విద్యార్థులు, యువత ప్రయత్నించాలి. ఈ నెల 28వ తేదీన నేషనల్ సైన్స్ డే సందర్భంగా రీసెర్చ్ ల్యాబ్‌లు లేదా ప్లానిటోరియమ్స్‌ను సందర్శించాలని కోరుతున్నా.

'ఇస్రో' సెంచరీ హర్షణీయం

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లు అభిమానులను అలరిస్తున్నాయి. ఎక్కడ చూసినా క్రికెట్ వాతావరణం, అభిమానుల సందడి కనిపిస్తోంది. క్రికెట్‌లో మన జట్టు సెంచరీ సాధిస్తే కలిగే ఆనందం అందరికీ తెలిసిందే. అంతరిక్ష రంగంలో మన దేశం ఇటీవలే సెంచరీ సాధించింది. గత నెలలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(నాసా) 100వ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు. స్పేస్‌సైన్స్‌లో నిత్యం కొత్త శిఖరాలను అధిరోహించాలన్న మన పట్టుదల, అంకితభావానికి ఇదొక ప్రతీక".

జింక మహిళ అనూరాధ రావు

అనూరాధ రావు గురించి మీకు చెప్పాలి. అండమాన్ నికోబార్ దీవుల్లో జంతువుల సంరక్షణ కోసం ఆమె ఎంతగానో శ్రమిస్తున్నారు. చిన్నప్పటి నుంచే జంతువుల సేవలో నిమగ్నమయ్యారు. జంతుజాలం సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేశారు. ప్రజలు ఆమెను 'జింక మహిళ' అని పిలుస్తుంటారు. వచ్చే నెలలో 'వరల్డ్ వైల్డ్‌లైఫ్ డే' నిర్వహించుకుంటాం. జంతుజాలం పరిరక్షణ కోసం శ్రమిస్తున్నవారిని ప్రోత్సహించండి" అని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏకపక్ష నియామకం



రాజ్యాంగబద్ధ సంస్థల్లోకి తమకు తలలూపే మనుషులను జొప్పించి, వ్యవహారాలను తనకు అనుకూలంగా మార్చుకునే మంత్రాంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాలా ఏళ్లుగా నడుపుతోంది. తాజాగా వివాదాస్పదం అయిన కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం ఆ తంతుకు కొనసాగింపు. ఏకపక్ష నియామకానికి అవకాశం ఇచ్చే విధంగా చట్టంలోనే మార్పు తెచ్చిన బిజెపి, దాని మీద అత్యున్నత న్యాయస్థానంలో కేసు నడుస్తుండగానే ఆగమేఘాల మీద కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్‌ని నియమించటం అప్రజాస్వామికం. కోర్టులో వ్యాజ్యం తేలేదాకా నియామకంపై వేచి చూద్దామని ప్రతిపక్ష నేత సూచించినా, దానిని పెడ చెవిని పెట్టటం కేంద్రం ఏకపక్ష ధోరణికి నిదర్శనం. ఇటీవల దేశంలో ఏ ఎన్నిక జరిగినా కేంద్ర ప్రభుత్వ తీరు మీదా, ఎన్నికల కమిషన్ వ్యవహార శైలి మీదా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ సాక్షాత్తూ ప్రధానమంత్రి మోడీ విద్వేష వ్యాఖ్యలు చేసినా ఏమాత్రం చలించని ఎన్నికల సంఘం-ప్రతిపక్ష నేత చిన్న ఉల్లంఘనకు పాల్పడ్డా తీవ్రంగా స్పందించింది. మతాల మధ్య చిచ్చు పెట్టేలా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రసంగాలపై సిపిఎం, ఇతర పార్టీలూ ససాక్ష్యంగా ఫిర్యాదు చేసినా, కట్టడికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో అసాధారణంగా పెద్ద సంఖ్యలో ఓటర్లు చేరటంపై అభ్యంతరాలు, అనుమానాలూ వ్యక్తం చేసినా ఎన్నికల సంఘం కిమ్మనలేదు. ఓడిన వారు చేసేవన్నీ ఆధారాలు లేని ఆరోపణలే అని కొట్టి పారేసింది తప్ప-అలాంటి అనుమానాలకు తావిచ్చిన పరిస్థితులపై కనీస పరిశీలన చేయలేదు. ఇలాంటి సంఘటనల వల్ల ఎన్నికల కమిషన్ నిబద్ధత, నిష్పాక్షికత పట్ల అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రత, పారదర్శకతలపై అనుమానాలూ, ఆరోపణలూ తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయటం ఆ సంస్థల బాధ్యత. నమ్మకం సడలిపోని విధంగా ప్రవర్తించటం కేంద్ర పాలకుల కనీస నైతికత. కానీ, మోడీ ప్రభుత్వం నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న తరహాలోనే వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాల మీద తిరిగి గద్దింపులకు దిగుతోంది. చట్టసభలకు సత్తువను, ప్రజాస్వామ్యానికి విలువనూ చేకూర్చే ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగే ఎన్నికల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. అన్ని పార్టీలూ, అర్హత గల వ్యక్తులూ ఎన్నికల్లో పాల్గొనటానికి భయాలూ ప్రలోభాలూ లేని పరిస్థితుల్లో పౌరులు ఓటుహక్కు వినియోగించుకోవటానికి సమాన అవకాశాల్ని కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది. ఒక పార్టీకో, అధికారానికో తలూపే గంగిరెద్దు బాపతు అధికారులతో నిష్పాక్షిక నిర్వహణ సాధ్యం కాదు. ఏ అధికార బలానికీ భయపడని, తలొగ్గని నిబద్ధులే ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలి. రాజ్యాంగబద్ధంగా అలాంటి అధికారమూ, బాధ్యత ఎన్నికల సంఘానికి దఖలు పడినప్పటికీ-దాని నిష్పాక్షికతకు, స్వేచ్ఛకు దెబ్బ కొట్టేలా మోడీ సర్కారు చట్టం తీసుకొచ్చింది. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక సిఫార్సు కమిటీలో గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండేవారు. ఆ కూర్పులో సిజెఐ స్థానే కేంద్రమంత్రిని చేర్చుతూ, బిజెపి తెచ్చిన చట్టం వివాదాస్పదం అయింది. ముగ్గురిలో ఇద్దరు అధికార పక్షానికి చెందినవారే కాబట్టి-సహజంగానే కమిషనర్ల నియామకంలో వారి మాటే చెల్లుబాటు అవుతుంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, సుప్రీంకోర్టులో దాఖలైన వ్యాజ్యంపై ఆ మర్నాడే విచారణ ఉన్నప్పటికీ, బిజెపి కనీస విలువ పాటించకుండా అత్యవసర నియామకానికి దిగింది. కమిటీలో సభ్యుడిగా ఉన్న రాహుల్ గాంధీ అభిప్రాయానికి విలువ ఇవ్వకుండా మోడీ, అమిత్‌షా జోడీ సిఫార్సు చేయటం, రాష్ట్రపతి ఆమోదించటం, జ్ఞానేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించటం వెంటవెంటనే జరిగిపోయాయి. ఈ హడావిడి తతంగంలో తమ మాట చెల్లుబాటు కావాలన్న కమలనాథుల స్వార్థం తప్ప మరొకటి కనపడదు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారం వ్యవహరిస్తే వ్యవస్థలు భ్రష్టు పడతాయి. ఇప్పటికే ప్రమాదకరంగా ఆవరించి ఉన్న మోడీ సర్కారు నిరంకుశ, అప్రజాస్వామిక ధోరణులకు అడ్డుకట్ట వేయడం ప్రజల, ప్రజాస్వామిక వాదుల కర్తవ్యం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com